

## శ్రీరక్షలో అరుదైన చికిత్స

యువకుడి ప్రాణాలు కాపాడిన వైద్య సిబ్బంది

**రంజాన్ వేళలు**

ఇఫ్తార్

సా॥ 06 : 33

సహర్

ఉ॥ 04 : 39




ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



# వార్త

ఆదివారం 09, ఏప్రిల్ 2023 16 పేజీలు




# బీజేపీ హఠావో.. సింగరేణి బచావో



- బొగ్గు గనుల వేలం నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి
- కార్మికులను నట్టేట ముంచుతున్న ప్రధాని మోడీ
- బీఆర్ఎస్, టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో మహాధర్నా
- పాల్గొన్న మంత్రి, ఎంపీ, ఎమ్మెల్యేలు

కొత్తగూడెం, ఏప్రిల్ 8 - ప్రభాతవార్త:
కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం సింగరేణి సంస్థ ప్రైవేటీకరణను నిరసిస్తూ ఏర్పాటు చేసిన మహాధర్నాలో పాల్గొన్న రాష్ట్ర మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, ప్రభుత్వ విప్ రేగా కాంతారావు, పలువురు

2 లో..





# కేసీఆర్ మూడోసారి.. సీఎం కావడం కలే

- మభ్యపెడుతూ చేసే మోసపుమాటలను ప్రజలు నమ్మే స్థితిలో లేరు
- ప్రజల ఆశీస్సులను పొందేలా 'పార్టీ'పై త్వరలో సమిష్టి నిర్ణయం
- కొత్తగూడెం జిల్లా సభలో బీఆర్ఎస్ వైఫల్యాలపై గళం విప్పుతా
- ఏ రాజకీయపార్టీ వేదిక ఎంచుకున్నా
- నన్ను నమ్ముకున్న వారికి అండగా ఉంటా
- ప్రజాసమస్యల పరిష్కార వేదికలుగా క్యాంపు కార్యాలయాలు
- మధిరలో బహిరంగసభలో మాజీ ఎంపి పొంగులేటిశ్రీనివాసరెడ్డి

2లో..

మధిర, ప్రభాతవార్త
మతాల వారిగా, కులాలవారీగా, వృత్తుల వారిగా అన్నివర్గాల ప్రజలను తన మాయమాటలతో మభ్యపెడుతూ రాష్ట్రంలో సిఎం కెసిఆర్ రెండుసార్లు అధికారం చేపట్టాడని, కాని ప్రస్తుతం ఆయన గారడీలను నమ్మేస్థితిలో ప్రజలులేరని,మూడోసారి సిఎం కావాలనుకుంటున్న ఆయన కలలు కలగానే మిగిలిపోనున్నదని మాజీ ఎంపి పొంగులేటిశ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. శనివారం మధిర నియోజకవర్గ కేంద్రంలో ఆయన క్యాంపు కార్యాలయాన్ని ప్రారంభించిన అనంతరం సీనియర్ నాయకుడు డా.కోట రాంబాబు అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. రాష్ట్రం ఏర్పడిన తరువాత తెలంగాణ దేశంలోనే ధనికరాష్ట్రంగా ఉ ందని,



16లో..

# ఆధ్యాంతం.. అమోఘం..

భక్తులతో కిక్కిరిసిన రామాలయం

# సీతారామ పనుల్లో కదలిక



- యాతాల కుంట వద్ద టన్నెల్ పనులు ప్రారంభం
- సీఎం ఆదేశాలతో కదిలిన అధికార యంత్రాంగం

ఖమ్మం, ప్రభాతవార్త
సీతారామ ప్రాజెక్ట్ పనుల్లో ఎట్టకేలకు కదలిక వచ్చింది. సత్తుపల్లి వరకైనా ముందు నీళ్లిచ్చి తీరాలన్న మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు విజ్ఞప్తులకు సర్కార్ సానుకూలంగా స్పందించింది. భూసేకరణ, బిల్లుల చెల్లింపులో జాప్యం, అధికార సమన్వయ లోపం వెరసి సీతారామ పనుల్లో స్తబ్ధత ఏర్పడగా ఇటీవల ఖమ్మం వచ్చిన మంత్రి హరీష్‌రావు దృష్టికి తుమ్మల ఈ విషయాన్ని తీసుకెళ్లిన విషయం విధితమే. అవరోధాలకు సంబంధించిన సమగ్ర సమాచారాన్ని సీఎం కేసీఆర్ దృష్టికి కూడా

2లో...

# కలెక్టర్‌ను తనిఖీ చేసిన కానిస్టేబుల్

- టెన్త్ పరీక్షా కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్





9లో...



# బీజేపీ హఠావో.. సింగరేణి బచావో..

(మొదటి పేజీ తరువాయి..)

ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. కొత్తగూడెం బస్టాండ్ సెంటర్ ఏరియాలో కేంద్ర ప్రభుత్వం సింగరేణి సంస్థలను ప్రైవేటీకరణ చేసేందుకు కుట్ర పన్నుతున్న నేపద్యంలో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇచ్చిన ఆదేశాల మేరకు సింగరేణి బొగ్గు గనుల వేలాన్ని నిర్ణయం తీసుకున్న నేపద్యంలో మహాధర్నా కార్యక్రమాన్ని ముఖ్య అతిథులుగా మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, విప్ రేగా కాంతారావులు పాల్గొన్నారు. రాష్ట్ర మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ మాట్లాడుతూ... సింగరేణి ప్రైవేటీకరణపై కేంద్రం వెనక్కి తగ్గకపోతే తెలంగాణ ఉద్యమ స్ఫూర్తితో మరో ఉద్యమాన్ని లేవదీస్తామని హెచ్చరించారు. గత సంవత్సరం రామగుండం పర్యటనకు వచ్చిన సందర్భంగా ప్రధానమంత్రి మోడీ సింగరేణి ప్రైవేటీకరించమని మాట ఇచ్చి ఇప్పుడు ఆ మాట తప్పారని ఆయన మండిపడ్డారు. ప్రధాని ఇచ్చిన మాటకే దిక్కులేకపోతే ఎలా అని ప్రశ్నించారు. సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్‌లు ఈ విషయంపై కేంద్రంపై ఎన్నో మార్లు ఒత్తిడి తీసుకురావడం జరిగిందని అన్నారు. వేలాదిన్న పెట్టిన బొగ్గుగనులు, సింగరేణి కేటాయించాలని, ఎప్పటి నుంచి అడుగుతున్నామని పట్టించుకోలేదన్నారు. తెలంగాణ ప్రజల జీవితాలతో చెలగాటమాడుతున్న కేంద్రానికి తగిన గుణపాఠం చెప్తున్నామన్నారు. సింగరేణి అంటే తెలంగాణ గుండెకాయని, దాని జోలికి వస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయన్నారు. ప్రభుత్వ విప్ రేగా కంతారావు మాట్లాడుతూ... సింగరేణి కార్మికులను ప్రధానమంత్రి నరేంద్రమోడీ నట్టేట ముంచున్నారని మండిపడ్డారు. సింగరేణి ప్రైవేటీ కరించే ఉద్దేశమే కేంద్రానికి లేకుంటే బొగ్గు గనులను సంస్థకు ఎందుకు కేటాయించలేదని ప్రశ్నించారు. దీనిని కూడా నరేంద్రమోడీ అదాని సంస్థకు అప్పగించాలని చూస్తున్నారని ఆరోపించారు. సింగరేణిపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలు పచ్చి అబద్దాలని ఆయన మండిపడ్డారు. మళ్లీ నాలుగోసారి నాలుగు బొగ్గుగనుల వేలానికి ప్రకటన ఇచ్చారని, సింగరేణి విషయంలో కేంద్రం చేస్తున్న అన్యాయానికి నిరసనగా నేడు తెలంగాణ గడ్డమీద వేలాది మందిగా సింగరేణి కార్మికులతో ధర్నా చేయడం జరిగిందన్నారు. ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ... మోడీ నీకు తెలంగాణలో తిరిగే హక్కు లేదని, తెలంగాణకు ఇచ్చిన మాటను తప్పావని అన్నారు. చిత్తశుద్ధి ఉంటే సభాముఖంగా చెప్పిన విధంగా చేసి చూపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తాతా మధు, ఎమ్మెల్యేలు మెచ్చ నాగేశ్వరరావు, హరిప్రియా నాయక్, సండ్ర వెంకటరవీయ్య, రాములు నాయక్, కందాల ఉపేందర్‌రెడ్డి, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, ఉమ్మడి ఖమ్మం జిల్లా డీసీసీబీ చైర్మన్ కూరాకుల నాగభూషనం, డీసీఎ ంఎస్ చైర్మన్ కమల్‌రాజు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగల రాజేందర్, ఖమ్మం మే యర్ నీరజ, ఇల్లెందు మున్సిపల్ చైర్మన్ దమ్మా లపాటి వెంకటేశ్వర్లు, కొత్తగూడెం మున్సిపల్ చైర్మన్ కాపు సీతాలక్ష్మి, టీబీజీకేఎస్ రాష్ట్ర అధ్య క్షుడు వెంకట్రావ్ పాల్గొన్నారు.



# కేసీఆర్ మూడోసారి సిఎం కావడం కలే

(మొదటి పేజీ తరువాయి..)



దానిని కెసిఆర్ 9ఏళ్ళ పాలనలో అప్పులపాలుచేసి దివాలాతీసారన్నారు. రాష్ట్రంలో లక్షలాదిమంది నిరుద్యోగయువత జీవితాలతో ఆటలాడుకుంటుం దోన్నారు. టిఎస్‌పిఎస్‌సి బోర్డ్‌లో కెసిఆర్ కెబినెట్‌లోని వారి అనుచరులే ప్రశ్నాపత్రాలను లీకులు చేసారని స్పష్టమైందన్నారు. లీకులిచ్చేది, లీకులు చేసేది ఈప్రభుత్వపెద్దలేనన్న ఆయన తన బండారం బయటపడకుండా తొత్తుకమిటీ సిట్‌ను వేసి దర్యాప్తును నీరుగార్చుతున్నారని, మాట్లాడుతున్న ప్రతిపక్షపార్టీలనేతలకు నోటీసులు ఇచ్చి బెదిరింపులకు గురిచేస్తున్నారని తీవ్రస్థాయిలో విమర్శలు చేసారు. రాష్ట్రంలో జరుగుతున్నందంతా యువత ఆలోచిస్తున్నదన్నారు. పంటలు నష్టపోయిన రైతాంగానికి 24గంటల్లో రూ.10వేల పరిహారం అందిస్తామన్న మాట నీటిమూటగానే మిగిలిందని, 2018 ఎన్నికల సందర్భంగా మధిర వేధికగా సిఎం కెసిఆర్ ప్రకటించిన రైతురుణమాఫీ జాడే లేదని ఎద్దేవా చేసారు. రైతుబంధు ఇస్తున్నామంటూ మభ్యపెడుతున్న ప్రభుత్వం రైతుల సబ్సిడీలను ఎత్తివేసిందని, ప్రకృతివైఫరీత్యాల పరిహారాలు మాయమైయ్యాయని, రుణమాఫీ జాడేలేదని, ఎరువులధరలు అమాంతం పెరిగి రైతునడ్డివిరిస్తున్నదన్నారు. మాటల గారడీలు, మభ్యపెట్టడం సిఎం కెసిఆర్‌కు వెన్నతోపెట్టిన విద్య అని అన్నారు. నమ్మిచేరిన పార్టీలో తనను ఓపావుగానే వాడుకున్నారని, తాను మోసపోయినా లక్షలాది మంది ఉమ్మడిజిల్లా ప్రజల మదిలో స్థానంపొందానన్నారు. 2018 ఎన్నికల్లో నేను మధిర నియోజకవర్గంలో, ఉమ్మడి జిల్లాలోని మిగిలిన 9స్థానాల్లో అభ్యర్ధుల గెలుపుకు నేను చేసిన కృషి ఇంతకూడా వృధాపోదని, నాటి కష్టాన్ని రానున్న ఎన్నికల్లో ఈశ్రీనన్నకు ఆశీస్సులుగా ప్రజలు అందించనున్నారని అన్నారు. ఈసారి ప్రజల నమ్మకాన్ని ఆకాంక్షలను గౌరవిస్తూ, నన్నునమ్ముకున్న వారికి ఎప్పుడూ అండగా ఉండే విధంగానే ఆలస్యమైనా నిర్మాణాత్మక 'రాజకీయవేధిక' ను ఎంచుకుంటానన్నారు. తాను అభ్యర్ధులను ప్రకటించినంతమాత్రాన 'బిఫాం' ఇచ్చినట్లు కాదని, ఏదో ఓపార్టీలో చేరాలనుకున్నప్పుడు ఆపార్టీ నిర్ణయాలను కూడా పరిగణలోకి తీసుకోవాల్సి ఉంటుందని పొంగులేటి పేర్కొన్నారు. త్వరలో కొత్తగూడెం జిల్లా కేంద్రంగా జరుగనున్న తన ఆత్మీయసమ్మేళన వేధికగా బిఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన అమలుకానీ హామీలను, లోపాలు వెల్లడిస్తానన్నారు. ఉమ్మడి జిల్లాలోని ప్రతినియోజకవర్గంలోని ప్రజలకు పెద్దకొడుకుగా, లక్షలాదికుటుంబాలు అభిమానించే శ్రీనన్నగా, నావారికోసం నేనున్నాన్న భరోసా ఇచ్చేందుకు, వారి ప్రేమాభిమానాలతో పాటు వారిసమస్యలను పరిష్కరించేందుకు నిత్యం నేను, నాకుటుంబం అందుబాటులో ఉండాలని నియోజకవర్గ కేంద్రాలలో, మండల కేంద్రాలలో క్యాంపుకార్యాలయాలను ఏర్పాటుచేస్తున్నట్లు పొంగులేటి పేర్కొన్నారు. కాంట్రాక్టుల కోసమో, ఆర్ధిక స్వలాభాల కోసమో తాను ఆశపడడం లేదని, ప్రజాక్షేత్రంలో ప్రజల మనిషిగా కడవరకు సేవలు చేసేందుకు, మరోమారు మోసపోకూడదన్న ఆలోచనతోనే ఏపార్టీలో చేరాలన్న విషయమై ఆలోచన చేస్తున్నానని, ఆసమయం కూడా ఆసన్నం కానున్నదని పొంగులేటి పేర్కొన్నారు. కార్యక్రమానికి ముందు ఆత్కూరు సెంటర్ నుండి భారీ మోటార్‌సైకిల్ ర్యాలీతో పొంగులేటికి నాయకులు స్వాగతం పలుకగా, స్వయంగా మోటార్ సైకిల్‌పై శ్రేణులతో కలిసి పొంగులేటి పట్టణంలోని ప్రధానవీధుల మీదుగా వేధికవరకు ర్యాలీని నిర్వహించారు. పెద్దసంఖ్యలో శ్రేణులు హాజరైన ఈసభలో నాయకులు అయిలూరి వెంకటేశ్వరరెడ్డి, యన్నంకోటేశ్వరరావు, దేవిశెట్టిరంగారావు, వేమిరెడ్డిలక్ష్మారెడ్డి, మందడపుతిరుమలరావు, ఎర్రుపాలెం జడ్పీటిసి శీలంకవిత, యర్రగుంట లక్ష్మిలతో పాటు పొంగులేటి అనుచరవర్గం ప్రజాప్రతినిధులు, నాయకులు హాజరయ్యారు.

# శ్రీరక్షలో అరుదైన చికిత్స

## యువకుడి ప్రాణాలు కాపాడిన వైద్య సిబ్బంది

ఖమ్మం, ప్రభాతవార్త

ఖమ్మం నగరంలోని శ్రీరక్ష హాస్పటల్‌లో అరుదైన చికిత్స చేసి వైద్య సిబ్బంది యువకుడి ప్రాణాలు కాపాడారు. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.. తనగంపాడు గ్రామానికి చెందిన సీహెచ్ బాలరాజు కరెంట్ షాక్ తగిలి 15 అడుగుల ఎత్తు నుండి పడిపోవడంతో కుడివైపు కిడ్నీ పూర్తిగా దెబ్బతిని నుజ్జునుజ్జు అయ్యింది. దీంతో పొట్టలో రక్తస్రావం జరిగి అపస్మారక స్థితికి చేరుకున్నాడు. దీంతో పాటు బీపీ, పల్స్ పడిపోయిన స్థితిలో శ్రీరక్ష హాస్పిటల్‌కి తీసుకుని వచ్చారు. వెంటనే డాక్టర్ వెంకటేశ్, డాక్టర్ సతీష్, డాక్టర్ మానస, ఎమర్జెన్సీ సిబ్బంది వెంటనే వైద్యం చేసి ఆపరేషన్ చేస్తేనే ప్రాణాల్ని కాపాడవచ్చుని నిర్ధారించారు. వెంటనే శస్త్ర చికిత్స చేసి నుజ్జు అయిన కిడ్నీని తొలగించి రక్తస్రావాన్ని ఆపి ప్రాణాల్ని కాపాడారు. శస్త్ర చికిత్స చేసిన డాక్టర్ కాశీ విశ్వనాధ్, డాక్టర్ వంశీ, సిబ్బందికి హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఏడుకొండలు, డాక్టర్ జి వెంకటేశ్వర్లు(జీవీ) కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం బాధితుడిని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం పరామర్శించి, ఆపరేషన్ చేసిన డాక్టర్లని, సిబ్బందిని అభినందించారు.

# సీతారామ పనుల్లో కదలిక

(మొదటి పేజీ తరువాయి..)

తీసుకెళ్ళడంతో ఎట్టకేలకు ప్రాజెక్టు పనుల్లో కాస్త కదలిక వచ్చింది. ప్రభుత్వం నుండి జిల్లా అధికారులకు ఆదేశాలు కూడా అందడంతో యాతాలకుంట వద్ద టన్నెల్ నిర్మాణ పనులకు అధికారులు శ్రీకారం చుట్టారు. ప్రాజెక్ట్ మొదటి పాయింట్ నుండి అవరోధాలను అధిగమిస్తూ ముందుకు సాగితే తప్ప అనుకున్న సమయానికి ప్రాజెక్ట్ పనులు పూర్తి చేయాలేమని గుర్తించిన ప్రభుత్వం దశల వారీగా భూసేకరణ, టన్నెల్ నిర్మాణాలు, కాలువల నిర్మాణాలు చేపట్టాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది.

# పదవతరగతి పరీక్షా కేంద్రాన్ని సంధర్శించిన సిపి

ఐనవోలు ప్రభాతవార్త ఏప్రిల్ 8:



మండలంలోని పుణ్నేలు ప్రభుత్వ పాఠశాలలో పదవతరగతి పరీక్షా కేంద్రాన్ని శనివారం వరంగల్ పోలీస్ కమీషనర్ ఎవి.రంగనాథ్ సంధర్శించారు. పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు తీసుకుంటున్న చర్యల్లో బాగంగా స్థానిక పోలీసులతో కలిసి ప్రత్యేక బంధోబస్తుపై అడిగి తెలుసుకున్నారు. పరీక్షలు పూర్తిగా అయిపోయే వరకు పోలీసులు ఇన్విజిలేటర్లు విధ్యాదికారులు అప్రమత్తంగా ఉండాలని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సంబందిత అదికారులను అదేశించారు. ఈ తనిఖీల్లో పోలీస్ కమీషనర్‌తో పాటు ట్రైనీ ఐపిఎస్ అంకిత్ కుమార్, ఎస్సై గుగులోతు వెంకన్న, ఎంపిడివో వెంకటరమణ, సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థి ఉద్యమాల స్ఫూర్తి ప్రధాత కామ్రేడ్ జార్జిరెడ్డి

## జార్జిరెడ్డి 51వ వర్ధంతి సభ వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

ఎడ్యుకేషన్ కేయూ, ఏప్రిల్ 8 ప్రభాతవార్త :

పీడీఎస్‌యు వ్యవస్థాపకులు, ఉస్మానియా అరుణతార విద్యార్థి ఉద్యమాల స్ఫూర్తి ప్రధాత కామ్రేడ్ జార్జిరెడ్డి 51వ వర్ధంతి సభలను ఈనెల 13, 14న అన్ని విద్యాసంస్థలలో, గ్రామాలలో విస్తృతంగా నిర్వహించాలని పీడీఎస్‌యు రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.నరసింహారావు తెలిపారు. శనివారం కేయూలోని న్యూ పీజీ హాస్టల్ ముందు జార్జిరెడ్డి 51వ వర్ధంతి సభ వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం నరిసస ంహారావు మాట్లాడుతూ 1970దశకంలో ఉస్మానియా విశ్వవిద్యాలయం న్యూక్లియర్ ఫిజిక్స్‌లో గోల్డ్‌మెడల్ సాధించిన కామ్రేడ్ జార్జిరెడ్డి దళిత గిరిజన బడుగు బలహీన గ్రామీణ ప్రాంత విద్యార్థులను ఐక్యంచేసి నాటి క్యాంపస్ అన్యాయాలపై హిందూ మతోన్మాద మూకల ర్యాగింగ్, ఈవ్‌టీజింగ్ అగ్రవర్ణ దురహంకార అరాచకాలకు బ్రాహ్మణీయ భావజాలానికి వ్యతిరేకంగా పోరాడిన ప్రగతిశీల విప్లవ విద్యార్థి జార్జిరెడ్డి అని గుర్తుచేశారు. రాష్ట్రంలో విద్యార్థి లోకం దేశంలో పేట్రేగిపోతున్న ఫాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా విశ్వవిద్యాలయాల పరిరక్షణ, విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాల కల్పనే ధ్యేయంగా శాస్త్రీయ విద్యాసాధన కోసం జార్జిరెడ్డి స్ఫూర్తితో ఉద్యమించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పీడీఎస్‌యు నాయకులు ప్రవీణ్, అరుణ్, రాకేష్ పాల్గొన్నారు.

# పుల్లయ్య బంజర్‌లో అయ్యప్పస్వామి జన్మదిన వేడుకలు







**కల్లూరు, ఏప్రిల్ 08, ప్రభాతవార్త**
మండల పరిధిలోని పుల్లయ్య బంజర గ్రామంలో శనివారం అయ్యప్పస్వామి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. గురుస్వామి రాధాకృష్ణ నయర్ ఆధ్వర్యంలో ఘనంగా పూజలు జరిగాయి. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమంతో పాటు పురవీధులలో స్వామి వారు ఊరేగింపు కార్యక్రమం జరిగింది. అయ్యప్పస్వామి పాటలకు ప్రత్యేక నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో పెద్దబోయిన నారాయణరావు, వాసిన నారాయణరావు, ఋగ్రి లక్ష్మణరావు, శివలీల, కృష్ణ, ఋగ్రి జగదీష్, ఋగ్రి లక్ష్మణరావు, సిద్దు, నేల, వంశీ, తిరుమలగిరి రామకృష్ణ, కాగిత రామారావు, శ్రీనివాసరావు, సాయిని రవి, కనకాచారి, నీలం గంగారాజు, ప్రముఖులు, పాలకవర్గం తదితరులు పాల్గొన్నారు.

**అయ్యప్పస్వామి అభిషేకంలో మానవతారాయ్**



మండల పరిధిలోని పుల్లయ్య బంజర గ్రామంలో శనివారం మధ్యాహ్నం కాంగ్రెస్ నాయకులు జక్కుల క్రిష్ణయ్య ఆధ్వర్యంలో రామాలయంలో జరిగిన అయ్యప్పస్వామి అభిషేకంలో టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటూరి మానవతారాయ్ పాల్గొన్నారు. అనంతరం గురుస్వామి ఆశీస్సులు తీసుకుని అన్న ప్రసాద కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కల్లూరు ఎంపిటిసి దామాల రాజు, కప్పలబంధం ఎంపిటిసి లక్కిరెడ్డి గోపిరెడ్డి, షేక్ జానిపాషా, ఫజల్, రెహ్మాన్ బాబా, కొమ్మేపల్లి ఖలీల్, కొమ్మేపల్లి బాజి, మోరుబోయిన ప్రసాద్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# బోనాలు సమర్పించుకున్న భక్తులు

**అన్నదానం ప్రారంభించిన ఎస్సై, జట్పిటిసి**
**తల్లాడ, ఏప్రిల్ 08, ప్రభాతవార్త**
మండల పరిధిలోని అన్నారుగూడెంలో జరుగుతున్న అంకమ్మ తిరునాళ్ళ సందర్భంగా రెండవ రోజు శనివారం దాతల సహకారంతో భారీ అన్నదాన కార్యక్రమం చేపట్టగా ఈ అన్నదాన కార్యక్రమాన్ని జట్పిటిసి దిరిశల ప్రమీల, ఎస్సై సురేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా అమ్మవార్లకు బోనాలు ఎత్తి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలోఎస్ఐవ సాంబశివరావు, అంకమ్మ దేవాలయ కమిటి చైర్మన్ దొడ్డా శ్రీనివాసరావు, సొసైటి డైరెక్టర్ గోవిందు శ్రీనివాసరావు, దొడ్డా చిన్న శ్రీనివాసరావు, మారెళ్ళ దేవేందర్,





తుమ్మలపల్లి వెంకటేశ్వరరావు, కోవెల కృష్ణయ్య, దిరిశాల శ్రీనివాసరావు, దిరిశాల వెంకయ్య, దుగ్గినేని సత్యనారాయణ, రాయపాటి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.
నేడు సాంస్కృతిక కార్యక్రమాలు...
అన్నారుగూడెంలో అంకమ్మ మహాలక్ష్మమ్మ, మద్దిరావమ్మ జాతర ముగింపు సందర్భంగా ఆది వారం పెద్ద ఎత్తున జాతర నిర్వహించడం తోపాటు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఆలయ కమిటి చైర్మన్ దొడ్డా శ్రీనివాసరావు తెలిపారు. ఈ సందర్భంగా వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్దసంఖ్యలో హాజరు కానున్నారని, మతాలకతీ తంగా పాల్గొని మొక్కులు తీర్చుకుంటారని ఈ సందర్భంగా ప్రజలు ముగింపు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# సమష్టి కృషితోనే తల్లాడ ఆసుపత్రికి గుర్తింపు

**- సన్మాన సభలో డిప్యూటి డిఎం అండ్ హెచ్ఓ సీతారాం**
**తల్లాడ, ఏప్రిల్ 08, ప్రభాతవార్త**
కరోనా మహమ్మరి సమయంలో సిబ్బంది సమిష్టి కృషితో పాటు వైద్యులు అందించిన సహకారం సాధారణ ప్రసూతి కాన్పుల విష యంలో తల్లాడ ఆసుపత్రి జిల్లాలో ఆదర్శంగా నిలిచిందని డిప్యూటి డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ సీతారాం కొనియాడారు. రైతు వేదికలో ఇటీ వల బదిలీ అయిన డాక్టర్లు నవ్యకాంత్, జ్యోతి,





పీహెచ్ఎన్. గీతాభవానిల అభినందన సభ వైద్యాధికారి డాక్టర్ రత్నమనోహర్ అధ్యక్షతన జరిగింది. సీతారాం మాట్లాడుతూ కాంట్రాక్ట్ పద్ధతిలో వైద్యాధికారిగా విధుల్లో చేరిన డాక్టర్లు నవ్యకాంత్, జ్యోతిలు సమర్ధవంతంగా విధులు నిర్వర్తించారని కొనియాడారు. సాధారణ కాన్పుల విషయంలో కలెక్టర్ ఆదేశాల మేరకు లక్ష్యాలకు అనుగుణంగా 64 మంది గర్భిణీలకు కాన్పులు నిర్వహించడంలో తల్లాడ ఆసుపత్రికి కాయ కల్ప అవార్డు దక్కించుకున్నారని గుర్తు చేశారు. నవ్యకాంత్ తన కళ్ళ ముందు పెరిగాడని, సన్మాన సభలో సిబ్బంది స్థానిక జర్నలిస్ట్‌లు మాట్లాడిన తీరు చూస్తే తన డివిజన్‌లో ఉత్తమ అధికారిగా కొనసాగుతున్నారని గుర్తు చేశారు. వైద్యాధికారులు రత్నమనోహర్, డాక్టర్ ఎండి. అల్తాఫ్‌లు మాట్లాడుతూ తాము కూడా నవ్య కాంత్, జ్యోతిలాగా గుర్తింపు తెచ్చుకుంటామని తాము పనిచేసిన ఆసుపత్రులలో కూడా సమర్ధవంతంగా విధులు నిర్వర్తించామని గుర్తు చేస్తూ తమకు కూడా ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. సీహెచ్ఓ జి. భాస్కర్ మాట్లా డుతూ కరోనా సమయంలో సిబ్బంది సమిష్టిగా కృషిచేయడం వల్ల తల్లాడ ఆసుపత్రికి గుర్తింపు వచ్చిందని తాను కూడా కరోనా సోకి మృత్యు ఒడిలోకి వెళ్ళి రావడం జరిగిందని, ప్రజల ఆశీస్సులుంటే ఏ కార్యక్రమమైనా విజయవంత మవుతుందని గుర్తు చేశారు. సిబ్బంది, జర్న లిస్టులు సిబ్బందిని సన్మానించారు. డాక్టర్ నవ్యకాంత్, డాక్టర్ జ్యోతి మాట్లాడుతూ తల్లాడ ఆసుపత్రికి గుర్తింపు రావడం వెనుక తమ కృషితో పాటు సిబ్బంది సహకారం మరువలేనిదని, త మకు సిబ్బందితో పాటు జర్నలిస్టులు, రాజకీయ నాయకుల సహకారం ఉందన్నారు. పిహెచ్ఎన్. గీతా భవాని మాట్లాడుతూ తల్లాడలో పని చేసినప్పుడు సిబ్బంది బంధువులుగా ఉన్నారని తాను బదిలైన మండలంలో విధులు నిర్వర్తి స్తుండగా తనకు అక్కడి పరిస్థితులు అర్ధం కావ డం లేదని కన్నీటిపర్యం తమయ్యారు. ఈ కార్యక్ర మంలో సూపర్‌వైజర్ కొత్తా పెద్ద పుల్లయ్య, రాజేశ్వరి, వసంతకుమారి, రవి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

### బిఆర్ఎస్‌లోని రెండు వర్గాల మధ్య ఘర్షణ



**నేలకొండపల్లి, ఏప్రిల్ 8 ప్రభాతవార్త:**
రాజేశ్వరపురం గ్రామం నందు శనివారం బస్‌షెల్టర్, జండా గద్దెలు కూల్చి వేత విషయమై బిఆర్ఎస్ పార్టీ లోని రెండు వర్గాల మధ్య ఘర్షణ నెలకొంది. ఒక వర్గం వారు కట్టిన వాటిని మరొక వర్గం వారు కూల్చడంతో ఈ వివాదం తలెత్తింది. దీంతో ఇరువర్గాలు పరస్పరం దూషించుకుంటూ ఘర్షణ పడ్డారు. ఒక దశలో గ్రామంలో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. ఈ విషయం తెలుసుకున్న నేలకొండపల్లి ఎస్సై జి.స్రవంతి పోలీసు సిబ్బందితోసంఘటనా స్థలంకు వెళ్ళి ఇరువర్గాలతో సంప్రదించి పరిస్థితిని అదుపులోకి తెచ్చారు.

### సిపిఐ(ఎం) సానుభూతిపరులు అన్నమయ్య మృతి



**వైరా, ఏప్రిల్08,ప్రభాతవార్త:**
వైరా మున్సిపాలిటీ పరిధిలోని బిసి కాలనీ నందు సిపిఐ(ఎం) పార్టీ సానుభూతిపరులు దుగ్గిరాల అన్నమయ్య(90) శనివారం తెల్లవారుజామున అనారోగ్యంతో మరణించారు. మృతుడి భార్య, ఇద్దరు కుమారులు గతంలోనే మరణించారు. ప్రస్తుతం ఒక కుమారులు, ఒక కుమారెనత ఉన్నారు. దుగ్గిరాల అన్నమయ్య మనువడు దుగ్గిరాల బాలకిషోర్ సిపిఐ(ఎం) పార్టీ వైరా శాఖ సభ్యునిగా పనిచేస్తున్నారు. మరణవార్త తెలిసిన వెంటనే సిపిఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు తాళ్ళపల్లి కృష్ణ, దుగ్గిరాల అన్నమయ్య భౌతికకాయాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులు అర్పించారు. వారితో పాటు సిపిఐ(ఎం) వైరా పట్టణ కార్యదర్శి సుంకర సుధాకర్, కార్యదర్శి వర్గ సభ్యులు చింతనిప్పు చలపతిరావు, పట్టణ కమిటీ సభ్యులు గుడిమెట్ల రజిత, గుడిమెట్ల మోహన్‌రావు, శాఖా కార్యదర్శి ఒర్సు సీతారాములు తదితరులు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమలో దేవుళ్ళ కృష్ణ,బత్తుల ప్రమీల, బంధువులు, స్నేహితులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

### అకాల వర్షంతో నష్టపోయిన రైతులను ఆదుకోండి



**కల్లూరు, ఏప్రిల్ 08, ప్రభాతవార్త**
తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ, సీఎల్పి నేత మల్లు భట్టి విక్రమార్క ఆదేశాల మేరకు, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు మొక్క శేఖర్ గౌడ్ ఆదేశాల మేరకు కల్లూరు మండల పరిధిలోని కొర్లగూడెం గ్రామంలోని అకాల వర్షాల వలన దెబ్బతిన్న వరి పంటను కల్లూరు మండల కిసాన్ సెల్ అధ్యక్షులు శీలం బ్రహ్మారెడ్డి శనివారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నష్టపోయిన రైతులను, కౌలు రైతులను ప్రభుత్వమే ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోటసత్యం, మారుతి సురేష్, మండల ప్రధాన కార్యదర్శి వణకూరి నరసింహారెడ్డి, మండల బిసి సెల్ అధ్యక్షులు గోసు వెంకటకృష్ణ, బట్టు బాలకృష్ణ, శీలం కృష్ణ, బుక్క జమలయ్య తదితరులు పాల్గొన్నారు.




## కొత్తగూడెంలో జరిగిన ధర్నాకు పయనమైన బీఆర్ఎస్ నేతలు

భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త :




భద్రాద్రికొత్తగూడెం జిల్లా ప్రధాన కేంద్రం కొత్తగూడెంలో జరిగిన సింగరేణి ప్రైవేటీకరణ వ్యతిరేక ధర్నాలో రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశానుసారం ఉమ్మడి ఖమ్మం జిల్లా మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, జిల్లా అధ్యక్షులు ప్రభుత్వ విఫ్, పినపాక శాసనసభ్యులు రేగా కాంతారావు పిలుపుమేరకు భద్రాచలం బీఆర్ఎస్ మండల అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి అరికెళ్ల తిరుపతిరావు కొండిశెట్టి కృష్ణమూర్తి ఆధ్వర్యంలో భద్రాచలం నుండి 50మంది నాయకులు వెళ్లడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు తాళ్ల రవికుమార్, చాట్ల రవికుమార్, నక్క ప్రసాద్, డివిజన్ యూత్ అధ్యక్షులు మల్లెల లోకేష్, 11వ వార్డు అధ్యక్షులు ఒగ్గు రమణ, మహిళా మండల ప్రధాన కార్యదర్శి ములకలపల్లి మదారి, మాజీ సర్పంచ్ భూక్య శ్వేత, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మాజీ ఈర్ల భారతి, మాజీ మండల అధ్యక్షులు కేతినేని లలిత, సలోమి మరియమ్మ, పొనుగంటి సీత, లక్ష్మి, మైనార్టీ నాయకులు మస్తాన్, సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.



## పల్లె పల్లెకు - గడపగడపకు బీజేపీ

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

మండలం పరిధిలోని భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పల్లె పల్లెకు ఓబీసీ - గడపగడపకు బీజేపీ కార్యక్రమం శనివారం నిర్వహించారు. బిజేపీ జాతీయ మీడియా సెల్ కో.ఆర్డినేటర్, జిల్లా కో.ఆర్డినేటర్ కే.వీ.రంగాకిరణ్, జిల్లా ఓబీసీ అధ్యక్షుడు ఆకుల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో దుమ్ముగూడెం గ్రామంలోని ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. కేంద్రంలో ఉన్న బిజేపీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పలు పథకాల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఆ పార్టీ మండల అద్యక్షుడు తెల్లం



శేఖర్, కార్యదర్శి త్రినాథరెడ్డి, నాయకులు రాంబాబు, అపకా శ్రీను, గంధం నాగేంద్రప్రసాద్, చెరుకూరి సతీష్‌కుమార్, దేవరపల్లి వెంకటేశ్వర్లు, చింతల చెరువు శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర విభజన హామీలు అమలు చేయని నరేంద్రమోడీ గో బ్యాక్

**-రాష్ట్ర పర్యటనను నిరసిస్తూ**

**సిపిఎం ఆధ్వర్యంలో నిరసన**

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త:



రాష్ట్ర విభజన హామీలు అమలు చేయని నరేంద్ర మోడీ, ప్రభుత్వం రంగ సంస్థలను కార్పొరేట్ శక్తులకు దారాధత్తం చేస్తున్న నరేంద్ర మోడీ, భద్రాచలం నియోజకవర్గానికి ద్రోహం చేసిన మోడీ రాష్ట్ర పర్యటనకు అనర్హుడని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు విమర్శించారు. నరేంద్ర మోడీ రాష్ట్ర పర్యటనను నిరసిస్తూ సిపిఎం ఆధ్వర్యంలో అంబేద్కర్ సెంటర్‌లో గో బ్యాక్ నరేంద్ర మోడీ పేరుతో ప్ల కార్డులు చేతబూని నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గడ్డం స్వామి అధ్యక్షతన జరిగిన సభలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చి నరేంద్ర మోడీ ప్రధాని అయిన తర్వాత కార్మి, కర్శక, ప్రజావ్యతిరేక విధానాలను అమలు పరుస్తూ అదాని, అంబానీ లాంటి కార్పొరేట్ శక్తుల ప్రయోజనాల కోసం




పని చేస్తున్నారని విమర్శించారు. రాష్ట్ర విభజన సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు బయ్యారం ఉక్కు పరిశ్రమ, గిరిజన యూనివర్సిటీ ఏర్పాటు మొదలగు హామీలు అమలు చేయకుండా సింగరేణి రైల్వే, విమానా యానం, మొదలగు రంగ సంస్థలను కార్పొరేట్లకు దారాదత్తం చేస్తున్నారని అన్నారు. వందే భారత్ రైలును ప్రారంభించడానికి వచ్చే నరేంద్ర మోడీ భద్రాచలం శ్రీ రామచంద్రునికి రైలు మార్గం ఎందుకు వేయడం లేదో సమాధానం చెప్పాలని అన్నారు. జాతీయ ప్రాజెక్టు పోలవరం వల్ల భద్రాచలానికి ముప్పు రాకుండా కేంద్రం రక్షణ చర్యలు చేపట్టాలనీ పోలవరం ప్రాజెక్టు పేరుతో 7 మండలాలను ఒక్క కలం పోటుతో ఇచ్చేసిన కేంద్రం ఐదు విలీన గ్రామపంచాయతీలను అయినా తిరిగి ఇప్పించాలనీ, రెండు రాష్ట్రాలను కూర్చోబెట్టి ఎటపాక, గుండాల వైపు ఏపీలో కరకట్టల నిర్మాణం ద్వారా భద్రాచలం రక్షణ బాధ్యత కేంద్రం చేపట్టాలి, ఇందుకు పోలవరం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబి.నర్సా రెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు సరియం కోటేశ్వరరావు, సున్నం గంగా, కార్యదర్శి వర్గ సభ్యులు వై.వెంకటరామారావు, పి.సంతోష్‌కుమార్, పట్టణ కమిటీ సభ్యులు యు.జ్యోతి, ఎన్.నాగరాజు, లక్ష్మణ్, కోరాడ శ్రీనివాస్, కుంజా శ్రీనివాస్, ఎస్.భూపెంద్ర, ఎంవీఎస్ నారాయణ, సతీష్, పోయం జోగారావు తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్‌ఫాంను క్షేత్రపరిశీలన

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

దుమ్ముగూడెం మండలంలోని చిన్నబండిరేవు గ్రామంలో రైతు శ్రీనివాసరాజు సాగి శ్రీనివాసరాజు సాగు చేస్తున్న ఆయిల్‌ఫాం తోటను మహబూబ్‌నగర్ జిల్లా కోయలగూడెం గ్రామానికి చెందిన సుమారు 35 మంది రైతులు శనివారం క్షేత్ర పరిశీలన చేశారు. ఆయిల్‌ఫెడ్ జనరల్ మేనేజర్ టీ.సుధాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో రైతులు ఈ పంటలను పరిశీలించారు. 2022 -2023 ఆర్థిక సంవత్సరానికి గాను పినపాక, అశ్వాపురం, దుమ్ముగూడెం, చర్ల మండలాల్లో సుమారు 450 ఎకరాలు ఆయిల్‌ఫాం సాగుకు వచ్చిందని అదేవిధంగా వచ్చే ఆర్థిక సంవత్సరంలో 1000 ఎకరాలకు ఆయిల్‌ఫాం తోటలు, సాగు చేయుటకు లక్ష్యంగా పెట్టుకుని రైతులను క్షేత్ర స్థాయిలో పరిశీలనకు తీసుకువచ్చినట్లు ఆయన తెలిపారు. ఆయిల్‌ఫాం



తోటలను సాగుచేసే రైతులు ఉద్యానశాఖ ద్వారా అంతర్ పంటలకు గాను ఎకరానికి రూ.4200లు నాలుగు సంవత్సరాల పాటు ఉద్యాన శాఖ నుండి రైతు ఖాతాలో జమ కానున్నట్లు ఆయన తెలిపారు. ఆయిల్‌ఫాం తోటల్లో గెళలు మూడు సంవత్సరాల నుండి ప్రారంభమవుతాయని, సంవత్సరంలోపు 4 నుండి 5 టన్నులలోపు దిగుబడి వస్తుందని 6 నుండి 8 సంవత్సరాల వరకు 8 దిగుబడి వస్తుందని, ఆ పైన ఉన్న తోటలు 10 నుండి 12 టన్నుల వరకు దిగువడి వస్తుందని రైతులకు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా డివిజనల్ మేనేజర్ ఏ.బాలకృష్ణ, ఫీల్డ్ ఆఫీసర్ ఫణి, రాజేష్‌రెడ్డి, స్థానిక సాగి శ్రీనివాసరాజు, పలువురు రైతులు పాల్గొన్నారు.

# అన్ని వర్గాల ప్రజల అభివృద్ధే బీజేపీ లక్ష్యం

**-చర్లలో విస్తృతంగా పల్లెపల్లెకు**

**ఓబీసీ- ఇంటింటికి బీజేపీ**

**-బీజేపీ జాతీయ మీడియా**

**కోఆర్డినేటర్, ఓబీసి కేవీ.రంగాకిరణ్**

**-జిల్లా అధ్యక్షులు ఆకుల**

**నాగేశ్వరరావు**

చర్ల ప్రభాతవార్త:



అన్ని వర్గాల అభివృద్ధే బీజేపీ లక్ష్యం అని బీజేపీ జాతీయ మీడియా కో ఆర్డినేటర్ కేవీ రంగా కిరణ్ అన్నారు. ఇంటింటికి కార్యక్రమంలో భాగంగా శనివారం గడప గడపకి కరపత్రాలను పంచడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా ఓబీసీ జాతీయ మీడియా కోఆర్డినేటర్ కేవీ రంగాకిరణ్ జిల్లా ఓబీసీ అధ్యక్షులు ఆకుల నాగేశ్వరరావు హాజరై మాట్లాడూత.. ప్రధాని నరేంద్రమోడీ అన్ని వర్గాల ప్రజల అభివృద్ధికి సంక్షేమ పథకాలు చేపడుతూ దేశ ప్రజల మన్ననలు పొందుతున్నారని అన్నారు. మొట్ట మొదటిసారి కేంద్రంలో 27 మంది ఓబీసీలకు మంత్రివర్గంలో స్థానం కల్పించిన ఘనత నరేంద్రమోడీకే దక్కిందన్నారు. కరోనా విపత్తు కారణంగా గత రెండు సంవత్సరాలుగా దేశంలోని నిరుపదలకు ఉచితంగా రేషన్ బియ్యం అందిస్తుందని అన్నారు. దేశ ప్రజలందరికీ ఐదు లక్షల వరకు ఉచిత ఆరోగ్య భీమా ఆయుష్మాన్ భారత్ కార్యక్రమాన్ని రూపొందించారని అన్నారు. ఓబీసీ జాతీయ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు డాక్టర్ లక్ష్మణ్ పిలుపుమేరకు దేశవ్యాప్తంగా ఈ కార్యక్రమం ఈనెల 6 నుండి ప్రారంభమై డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి 14వ తారీఖున పూర్తి అవుతుందని, దేశ వ్యాప్తంగా ఉన్న అన్ని పల్లెలకు నరేంద్ర మోడీ సంక్షేమ పథకాలను, చేస్తున్న అభివృద్ధి పనులను ప్రజలకు తెలియజేసే విధంగా ఈ కార్యక్రమాన్ని రూపొందించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం నియోజకవర్గ జాయింట్ కన్వీనర్ బిట్రగుంట క్రాంతికుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు సంతపురి సురేష్, సీనియర్ నాయకులు సాధం లీకనాధం, ఓబీసీ ఉపాధ్యక్షుడు గంధం నాగేంద్ర ప్రసాద్, గిరిజన మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు చెరుకూరి సతీష్‌కుమార్, దేవరపల్లి వెంకటేశ్వర్లు, ఎస్సీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి చింతలచెర్వు శ్రీనివాసరావు, పృధ్వీ యాదవ్, చింతూరి వినోద్‌కుమార్ పాల్గొన్నారు.

## నిరుపేద విద్యార్థినికి చేయూత



*తల్లాడ, ఏప్రిల్ 08, ప్రభాతవార్త*

మండల పరిధిలోని అన్నారుగూడెం గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన విద్యార్థిని తంబళ్ళ సింధుకు చేతన ఫౌండేషన్ చేయూతనిచ్చింది. ప్రభుత్వ పాఠశాలలో, ప్రభుత్వ కళాశాలలో అభ్యసించి ఐఐటిలో సీటు సాధించి ఉన్నత చదువులు చదివేందుకు ఆమెకు శనివారం చేతన ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య చేతుల మీదుగా లాప్‌టాప్‌ను అందజేశారు. సింధు ముున్ముందు మరెన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో చేతన ఫౌండేషన్ సభ్యులు దొడ్డా సీతారామయ్య, మాదినేని నరసింహారావు, చంద్రకాని నవీన్, షేక్ రషీద్, కళ్యాణపు సాంబశివరావు, ముత్తినేని సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసి బస్టాండ్‌లో ఫ్రిడ్జ్ సౌకర్యం



*తల్లాడ, ఏప్రిల్ 08, ప్రభాతవార్త*

స్థానిక ఆర్టిసి బస్టాండ్‌లో ప్రయాణీకుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన ఫ్రిడ్జ్‌ను ఎస్సై పి. సురేష్ శనివారం మధిర ఆర్‌టిసి డిఎం దేవదానంతో కలిసి ప్రారంభిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రయాణికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## రూ.25కోట్లతో అభివృద్ధి పనులు

*డోర్నకల్, ఏప్రిల్08, ప్రభాతవార్త*

డోర్నకల్‌లో రూ. 25కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు ఎమ్మెల్యే డిఎస్ రెడ్యానాయక్ తెలిపారు. శనివారం మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఇటీవల సిఎం కేసీఆర్ డోర్నకల్ మున్సిపాలిటీ అభివృద్ధికి రూ.25కోట్ల నిధులు కేటాయించారన్నారు. వాటితో మున్సిపాలిటీలో ఏఏ అవసరాలు ఉన్నాయో ఒక ప్రణాళిక రూపొందించుకొని వాటికి కేటాయించనున్నట్లు తెలిపారు. మున్సిపాలిటీ అయినప్పటి నుండి డోర్నకల్ అభివృద్ధి పథంలో దూసుకపోతుందని అన్నారు. అధికారులు సమయపాలన పాటిస్తూ అభివృద్ధిలో భాగంకావాలన్నారు.

## పంట పొలాల సర్వే



*బోనకల్, ఏప్రిల్ 8, ప్రభాతవార్త :*

బోనకల్ మండల పరిధిలోని ఆళ్లపాడు గ్రామంలో ఇటీవల కాలంలో అకాల వర్షానికి మొక్కజొన్న పంట పడిపోయి ప్రభుత్వం ప్రకటించిన ఎకరానికి రూ. 10వేలు ఇచ్చే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుని పంట నష్ట లబ్ధిదారుల రైతుల ఎంపికల ఆధార ఎకౌంట్లో పంట పొలాలను మరోసారి లబ్ధిదారులను గుర్తించేందుకు పంట పొలాల వెంట సర్వే నిర్వహించిన ఏడీఏ కొంగర వెంకటనారాయణ పొలాల వెంట తిరిగి రైతులు వివరాలను అడిగి తెలుసుకుని సర్వే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎఈవో ఎర్రగుంట సాధన సర్పంచ్ మర్రి తిరుపతిరావు, రైతులు బండి నాగేశ్వరరావు, వేల్పుల సురేష్, కొంగర చందు, కర్నాటి కృష్ణారావు, పటాన్ కరీముల్లా, మరీదు, గోపి తదితరులు పాల్గొన్నారు.

## క్యాంపు కార్యాలయాన్ని ప్రారంభించిన పొంగులేటి



*బోనకల్, ఏప్రిల్ 8, ప్రభాతవార్త :*

బోనకల్ మండల పరిధిలో నాగార్జున గ్రామీణ వికాస్ బ్యాంక్ ఎదురుగా నూతనంగా నేర్పాటు చేసిన కార్యాలయంను ప్రారంభించిన పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఆ తర్వాత క్యాంప్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.... పదవులు ఉన్నా లేకపోయినా ప్రజల పక్షాన ఉంటానని, బోనకల్ మండలంలో ముఖ్యమంత్రి పర్యటనలో అకాల వర్షాలకు నష్టపోయిన రైతులకు రూ. 10వేలు ఇస్తానని, ఇంత వరకు ఒక్క రూపాయి కూడా రైతుల అకౌంట్‌లో జమ చేయలేదని అధికారులు పర్సంటేజీల రూపంలో రైతులకు కోతపెట్టే విధంగా ప్రయత్నం చేస్తున్నారని, ఇప్పటికైనా ఎకరాకు రూ. 10వేలు ఇచ్చి ముఖ్యమంత్రి హామీని నిలబెట్టుకోవాలని వారన్నారు. శ్రీనన్న సైన్యానికి ఆపద వచ్చినా మధిర ఇన్‌చార్జ్ కోటా రాంబాబు అందుబాటులో ఉంటారని కోటా రాంబాబుని కలవచ్చని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మినేని కృష్ణ, మందడపు తిరుమలరావు, కళ్యాణపు నాగేశ్వరరావు, సైదా నాయక్, భాగం నాగేశ్వరరావు, కోయిన్ని ప్రదీప్, ఎంపీటీసీ సండ్ర శ్రీలక్ష్మి, చిలక వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.




## మాటూరుపేటలో పర్యటించిన 'లింగాల'



*మధిర,ఏప్రిల్8,ప్రభాతవార్త*

గడపగడపకు బిఆర్ఎస్– ఇంటింటికి కెసిఆర్ సంక్షేమం' పేరుతో చేపట్టిన కార్యక్రమంలో భాగంగా శనివారం జిల్లా పరిషత్‌ఛైర్మన్ లింగాలకమల్‌రాజ్ మండల పరిధిలోని మాటూరుపేట గ్రామంలో పర్యటించారు. గ్రామసర్పంచ్ రావూరిశివనాగకుమారి,మండల పార్టీ అధ్యక్షుడు రావూరిశ్రీనివాసరావు,ముఖ్యనాయకులు రావూరిరావు, కూనసరేందర్‌రెడ్డి,అబ్బూరిరామన్,గ్రామకమిటి నాయకులతో కలిసి ఆయన పలు కుటుంబాలతో మాట్లాడారు. ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమపథకాలు, కార్యక్రమాలు, గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి పనులు తదితర అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కెసిఆర్ నేతృత్వంలోని బిఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ అభివృద్ధికార్యక్రమాలు దేశంలోనే ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. పల్లెప్రగతితో గ్రామాలలో మౌళిక వసతుల కల్పనలతో పాటు గత ప్రభుత్వాల కంటే భిన్నంగా పట్టణాలతో సమానంగా అభివృద్ధిపనులను చేపట్టడం జరుగుతోందన్నారు.

## సింగరేణిని ప్రయివేటీకరిస్తే ఊరుకోం

### -మోడిదిష్టిబొమ్మ దగ్ధం చేసిన వామపక్షాలు



*మధిర,ఏప్రిల్8,ప్రభాతవార్త*

రాష్ట్రం పట్ల వివక్షతను చూపుతూ లాభాలలో ఉన్న సింగరేణి సంస్థను ప్రయివేటీకరించేందుకు కేంద్రంలోని మోడి ప్రభుత్వం చేస్తున్న యత్నాలను విరమించుకోవాలని సిపిఐ,సిపిఎం పార్టీలు డిమాండ్‌చేసాయి. శనివారం రాష్ట్రంలో ప్రధాని మోడి పర్యటన నేపథ్యంలో మధిరలో సిపిఐ,సిపిఎం పార్టీలకు చెందిన నాయకులు స్థానిక ఆర్‌వికాంప్లెక్స్ వద్ద ప్రధాని మోడి దిష్టిబొమ్మను దగ్ధం చేసారు. తెలంగాణకు తలమానికంగా ఉన్న సింగరేణి సంస్థకు కొత్త గనులను కేటాయించకుండా, కార్పోరేట్‌రంగానికి ప్రత్యేకించి అదానీకంపెనీలకు కట్టపెట్టేందుకు మోడీప్రభుత్వం యత్నిస్తున్నదన్నారు. రాష్ట్రానికి అన్యాయం చేసే ఏచర్యలనైనా వ్యతిరేకించడంతో పాటు ఉద్యమపోరాటాలను వామపక్షాలు సిద్ధంగా ఉంటాయని వారు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో సిపిఐ జిల్లా నాయకుడు బెజవాడ రవిబాబు, సిపిఎం మండల కార్యదర్శి మందా సైదులు, నాయకులు తెల్లప్రోలు రాధాకృష్ణ, మద్దాలప్రభాకర్, పడకంటి మురళి, దొర్నాల విజయ్, ఊట్ల శంకర్‌రావు,వడ్రానపు మధులతో పాటు పలువురు పాల్గొన్నారు.

## మోడీ గో బ్యాక్: ప్రజాపంథా నిరసన

*బయ్యారం, ఏప్రిల్08, ప్రభాతవార్త*

దేశ ప్రధాని నరేంద్రమోడీ హైదరాబాద్ వచ్చిన సందర్భంగా తెలంగాణ విభజనచట్టంలో బయ్యారం ఉక్కుపరిశ్రమ అమలుచేయని మోడీ గో బ్యాక్ అంటూ శనివారం ప్రజాపంథ బయ్యారం సంయుక్త మండలాల ఆధ్వర్యంలో రోడ్డుపై ప్లేకార్డులతో నిరసన తెలిపారు. విభజన చట్టంలో భాగంగా ఆంధ్రాకు పోలవరం ప్రాజెక్టు ఇచ్చి తెలంగాణకు మాత్రం బయ్యారం ఉక్కుపరిశ్రమ ఇవ్వలేదని మోడీ ప్రభుత్వం తెలంగాణపై సవతితల్లి ప్రేమ చూపిస్తుందని ఆరోపించారు.

# బీఆర్ఎస్ పార్టీని వ్యతిరేకించే ఏ పార్టీతోనైనా కలిసి పనిచేస్తా...

## క్యాంప్ కార్యాలయం ప్రారంభోత్సవంలో పొంగులేటి

*ఎర్రుపాలెం, ఏప్రిల్ 8, ప్రభాతవార్త :*

మండల కేంద్రం ఎర్రుపాలెం మెయిన్ రోడ్డులో శనివారం పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఎర్రుపాలెం ప్రాంతీయ క్యాంప్ కార్యాలయం ప్రారంభించారు. ఈ సందర్భంగా సభలో తన ముఖ్య అనుచరులతో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో తనకు పార్టీ జెండా లేకపోయినా... తాను నిర్వహించే ఆత్మీయ సమ్మేళనంకు ప్రజలు భారీగా హాజరగుతున్నారు. కార్యకర్తల కోసం నిరంతరం అండగా ఉంటా... కార్యకర్తల కోసం ఎంతటి త్యాగానికి అయినా సిద్ధం అని, జిల్లా ప్రజలు ఆదరణ పొందటం ఎంతో గర్వంగా ఉందని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ నన్ను మోసం చేసిందని, ఆ పార్టీకి కేసీఆర్ నేనేంటే ఎంటో తెలిసేలాగ చేస్తానన్నారు. 2జాతీయ పార్టీలకు చెందిన జాతీయ ముఖ్యనేతలు నిరంతరం తనతో



టచ్‌లో ఉన్నారని, తమ పార్టీల్లో చేరాలని ఒత్తిడి చేస్తున్నారన్నారు. నా నిర్ణయం కోసం జాతీయ పార్టీలు ఎదురుచూస్తున్నాయన్నారు. ఆవేశంతో రాజకీయ నిర్ణయం తీసుకోనని, అందరితో చర్చించి నిర్ణయం తీసుకుంటానన్నారు. రాజకీయ ప్రకటన అందుకే ఆలస్యం జరుగుతుందన్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికలలో తప్పనిసరిగా పోటీ చేస్తానని, తాను చేరబోయే పార్టీని బట్టి అసెంబ్లీ స్థానం ఉంటుందన్నారు. నన్ను నమ్ముకొన్న నా కార్యకర్తలని కాపాడుకోంటానని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా ముఖ్య అనుచరుడు డా॥ కోటా రాంబాబు, డీసీసీబీ డైరెక్టర్ అయిలూరి వెంకటేశ్వరరెడ్డి, జడ్పీటీసీ శీలం కవిత, ఎంపీటీసీలు శీలం జయలక్ష్మీ, వెంకట్రామిరెడ్డి, గూడూరు రమణారెడ్డి, సామునూరు కృష్ణార్జునరాజు, బుర్రా నారాయణ, గూడూరు నర్సింహారెడ్డి, శీలం అక్కమ్మ, మహిళా అధ్యక్షురాలు శీలం ఉమామహేశ్వరి, యాక్టీవిటీస్ త్రివేణి,



అలంకసాల శ్రీనువాసరావు, పొంగులేటి అభిమానులు తదితరులు పాల్గొన్నారు.




## ఆర్‌వో ప్లాంట్‌ను ప్రారంభించిన గడల

కొత్తగూడెం టౌన్, ఏప్రిల్ 8 - ప్రభాతవార్త:



జిల్లా కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో ఈ వేసవి కాలం ప్రయాణీకుల కోసం తాగునీటిని అందించాలనేఉద్దేశంతో డాక్టర్ జీఎస్ఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో ఆర్‌వో ప్లాంట్‌ను తెలంగాణ ప్రజారోగ్య, కుటుంబ



సంక్షేమసంచాలకులు డాక్టర్ గడల శ్రీనివాసరావు ప్రారంభించారు. వేసవి కాలంలో ప్రజల దాహార్తిని తీర్చడం కోసం ఈ ప్లాంట్ ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు.

## మోడీ సభకు హాజరైన బీజేపీ నాయకులు

కొత్తగూడెం అర్బన్, ఏప్రిల్ 8 - ప్రభాతవార్త: సికింద్రాబాద్‌లో వందేమాతరం ఎక్స్‌ప్రెస్‌ను ప్రారంభించేందుకు



వచ్చిన ప్రధాని నరేంద్రమోడీ సభకు జిల్లా బీజేపీ నాయకులు పాల్గొన్నారు. మోడీ ప్రపంచంలో భారతదేశ పౌరులు అగ్రామిగా నిలవాలని, అహర్నిశలు కృషి చేస్తానని, చరైతే రాజన్నాడు. ఈ కార్యక్రమంలో బీఎంఎస్ జిల్లా అధ్యక్షుడు మొగిలిపాక రవి, నాయకఉలు గోడి రఘు, సూరిబాబు, సురేష్, వీరరన్న, జగద్గిరి, లింగాల ప్రసాద్, జోజి రమణ; వెంకటమ్మ, గోపమ్మలు పాల్గొన్నారు.



# బీఆర్ఎస్ నాయకులకు నిబంధనలు వర్తించవా.?

**- బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్**



కొత్తగూడెం, ఏప్రిల్ 8 - ప్రభాతవార్త: బీఆర్ఎస్ నాయకులకు ట్రాఫిక్ నిబంధనలు వర్తించవా అని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ ప్రశ్నించారు. శనివారం పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... బొగ్గుగనుల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు, ఎంపీ, మంత్రి, ఎమ్మెల్సీలు, జాతీయ రహదారిని నిర్బంధించి ధర్నా నిర్వహించడం ఎంత వరకు సబబుఅని ప్రశ్నించారు. అధికార పార్టీ ప్రజా ప్రతినిధులు జాతీయ రహదారిపై ధర్నా నిర్వహించడం, ఉదయం నుంచి సాయంత్రం వరకు రహదారి మూసివేయడం వల్ల ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని ఆరోపించారు. ధర్నా చౌక్‌లో పర్మిషన్ అడిగితే సవాలక్ష నిబంధనలు విధించే సంబంధిత అధికారులు అధికార పార్టీ నాయకులకు మొత్తం ఏకంగా జాతీయ రహదారి అది కూడా జిల్లా కేంద్రంలో నిత్యం రద్దీగా ఉండే ప్రాంతాన్ని బ్లాక్ చేసి దాదాపు ఒక రోజు అనుమతి ఇవ్వడం విడ్డూరంగా ఉందని మండిపడానడరు. సాయి, శనిగరపు నిరంజన్ కుమార్, నాగుల రవికుమార్, అల్లకొండ శరత్, తాటిపాముల హరికృష్ణలు పాల్గొన్నారు.

# మహాధర్నాలో పాల్గొన్న టీబీజీకేఎస్ నాయకులు



కొత్తగూడెం, ఏప్రిల్ 8 - ప్రభాతవార్త: సింగరేణి గనుల ప్రైవేటీకరణను నిరసిస్తూ కొత్తగూడెంలోని చిల్డ్రన్స్ పార్కు వద్ద జరిగిన మహాధర్నా కార్యక్రమంలో టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్, నాయకులు తరలి వెళ్లారు. ఎమ్మెల్యే వనమా అధ్యక్షతన జరిగిన మహాధర్నాలో బీఆర్ఎస్ రాష్ట్ర రవాణాశాఖా మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, టీబీజీకేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు వెంకట్రావ్, ప్రభుత్వ విప్ రేగా కాంతారావు, ఎమ్మెల్సీ తాతా మధు, గాయత్రి రవి, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. సింగరేణి బచావో.. మోడీకో హటావో అనే నినాదంతో ఈ సభ జరిగింది. సభా ప్రాంగణమంతా మోడీ విధానాలకు నిరసనను తెలిపారు. సింగరేణిని పూర్తిగా ప్రైవేటీకరణ చేసి ఆర్థికంగా దెబ్బతీసే విధంగా, బలహీనపర్చేలా కేంద్ర ప్రభుత్వం మొండివైఖరి తిప్పికొట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో 11మెన్ కమిటీ మెంబర్ కాపు కృష్ణ, కూసన వీరభద్రం, చిలక రాజయ్య, చెరిపల్లి నాగరాజు, గౌస్, శనిగరపు శంకర్, సత్తార్, మోహన్‌రెడ్డిలు పాల్గొన్నారు.

## డాక్టర్లతో రివ్యూ నిర్వహించిన డైరెక్టర్ బలరాం



కొత్తగూడెం, ఏప్రిల్ 8 - ప్రభాతవార్త: సింగరేణి ప్రధాన ఆస్పత్రి కాన్ఫరెన్స్ హాల్‌లో డైరెక్టర్ (పా) బలరాం సీఎంవో బీవీ రావు, ఏసీఎంవోలు సుజాత, విక్టర్ వందనం, మెయిన్ ఆస్పత్రిలో పనిచేసే అన్ని శాఖల వైద్యులతో ఈ రివ్యూ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ మాట్లాడుతూ... సింగరేణిలో మెయిన్ ఆస్పత్రికి ఒక కీర్తి కిరీటం అని, ఆ కీర్తిని ఇనుమడింపజేసేందుకు సింగరేణి ప్రధాన ఆస్పత్రిలో సేవలను మెరుగు పర్చడానికి అన్ని విధాలా సీఎండీ శ్రీధర్ సుముఖంగా ఉన్నారని అన్నారు. సింగరేణిలోని అన్ని ఏరియాల్లో ఉన్న ఏరియా ఆస్పత్రులు, డిస్పెన్సరీల్లో అన్ని వేళాలా మందులు అందుబాటులో ఉంచే విధంగా చూడాలని సీఎంవోను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు సునీలా, సీనియర్ పీవో శ్రీనివాస్, వైద్యులు పాల్గొన్నారు.

# యువత నవసమాజ నిర్మాణానికి సారధ్యం వహించాలి

**- హెల్త్ డైరెక్టర్ గడల శ్రీనివాసరావు**



కొత్తగూడెం, ఏప్రిల్ 8 - ప్రభాతవార్త: యువత కుల, మత, వర్గ రాజకీయ విబేధాలు విడిచి నవసమాజ నిర్మాణానికి సారధ్యం వహించాలన్నదే తన కల అని హెల్త్ డైరెక్టర్ డాక్టర్ గడల శ్రీనివాసరావు అన్నారు. ఇనుప నరాల ఉక్కు కండరాలు ఉన్న వంద మంది యువకులను ఇస్తే ఈ దేశాన్ని మార్చి చూపిస్తామన్న స్వామి వివేకానంద మాటల స్ఫూర్తితోనే కొత్తగూడెం యువశక్తిని ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన చెప్పారు. కొత్తగూడెం క్లబ్‌లో ఏర్పాటు చేసిన యువతశక్తి యంగ్ లీడర్స్ వర్క్‌షాప్‌ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. కొత్తగూడెం యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడమే తన లక్ష్యం అని అన్నారు. మోటివేషనల్ స్పీకర్ గంపా నాగేశ్వరరావు నేతృత్వంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై పలు అంశాలపై మాట్లాడారు. భారతదేశం ప్రపంచంలో ఒక మహత్తర శక్తిగా ఎదిగేందుకు యువతరం పాత్ర చాలా ముఖ్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మొత్తం 1246 మంది క్యూఆర్ కోడ్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోగా స్పాట్‌లో మరో 386 మంది కలిపి మొత్తం 1632 మంది రిజిస్ట్రేషన్ చేసుకొని పాల్గొన్నారు.



# తెలంగాణకు మోడీ ఏం చేశాడని పర్యటనలు

**- తెలంగాణ సమాజం వన యతిరేకిస్తున్నా నిస్సిగ్గుగా మోడీ పర్యటన**

**- తెలంగాణ బొగ్గు బ్లాకులను ఇక్కడి ప్రజలకే ఇవ్వాలి**

**- సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా**




*కొత్తగూడెం, ఏప్రిల్ 8 - ప్రభాతవార్త:* విభజన చట్టాలను తుంగలో తొక్కి రాజకీయ కక్షతో తెలంగాణకు అడుగడుగునా అన్యాయం చేస్తున్న మోడీకి తెలంగాణ గడ్డపై అడుగుపెట్టే నైతిక హక్కు లేదని, గడిచిన తొమ్మిదేళ్లలో తెలంగాణకు ఏం చేశారో తెలియజేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా అన్నారు. శనివారం పోస్టాఫీస్ సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద నల్ల దుస్తులు ధరించి నిరసన తెలిపారు. బయ్యారంలో ఉక్కు పరిశ్రమ, రైల్వే కోచ్ ప్రాజెక్టులకు జాతీయ హోదా, గిరిజన యూనివర్సిటి, తెలంగాణకు ఇవ్వాలని అన్నారు. తెలంగాణకు గుండెకాయ అయిన సింగరేణి బొగ్గును ప్రైవేట్ కంపెనీలకు కట్టబెట్టాలని చూడటం సమంజసం కాదని అన్నారు. సింగరేణిని నిర్వీర్యం చేసేందుకు ఈ కుట్రలు పన్నుతున్నారన్నారు. ఇచ్చిన మాటతను తప్పిన మోడీకి ప్రజలే బుద్ధి చెప్తారన్నారు. పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు పెంచడంతో పాటు రైల్వే ఛార్జీల పెంపు లాంటి చరనయలు అదానీ అంబానీలను కుబేరులను చేస్తే దేశ ప్రజలను దివాలా తీయించాయన్నారు. మతోన్మాదాన్ని పెంచిపోషిసూనత ప్రజల మధ్య చిచ్చు రేపుతున్నారన్నారు. ప్రజాస్వామిక హక్కులను కాలరాసునతన్న బీజేపీకి తెలంగాణలో స్థానం ఇవ్వబోమన్నారు. ప్రైవేట్ యాజమాన్యాలకు, పెట్టుబడి దారులకు హక్కులు తాకట్టుపెట్టే విధంగా కార్మిక చట్టాల సవరణకు పూనుకుంటున్నారని అన్నారు. తెలంగాణకు ఏ ఒక్క మేలు చేయకుండా తెలంగాణలో మోడీ అడుగుపెట్టిన ఏప్రిల్ 8న తెలంగాణ ప్రజలకు చీకటి రోజేనన్నారు. భారత సమాజాన్ని నట్టేట ముంచుతున్న కాషాయ సర్కార్‌ను సాగనంపేందుకు భారత సమాజం సిద్దంగా ఉన్నారని స్పష్టం చేశారు. బందెల నర్సయ్య, వై.శ్రీనివాసరెడ్డి, దమ్మాలపాటి శేషయ్య, వాసిరెడినడ మురళి, భూక్యా దస్రు, కందుల భాస్కర్, భూక్యా శ్రీనివాస్, గెద్దాడు నగేష్, రత్నకుమారి, జక్కుల రాములు, వనమా శ్రీలక్ష్మి, షాహీన్, విజయలక్ష్మి, బాబోజు రవి, రవికిరణ్‌లు పాల్గొన్నారు.

# పరీక్షా కేంద్రంలో అస్వస్థతకు గురైన విద్యార్థిని

*చంద్రుగొండ, ఏప్రిల్ 8 - ప్రభాతవార్త:* పదవ తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థినిక అకస్మాత్తుగా అస్వస్థతకు గురైన సంఘటన శనివారం మండల కేంద్రంలో చోటు చేసుకుంది. వివరాలిలా ఉన్నాయి. అయ్యన్నపుఆలెం గ్రామానికి చెందిన విద్యార్థిని మౌనిక చంద్రుగొండ హైస్కూల్ కేంద్రంలో పదవ తరగతి పరీక్షలకు హాజరైంది. అకస్మాత్తుగా స్పృహ తప్పి పడిపోవడంతో అప్రమతనతమైన ఉపాధ్యాయులు స్థానిక ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న సమయంలో తహసీల్దార్ పర్సా రవికుమార్ విద్యార్థి ఆరోగ్య పరిస్థితిని స్థానిక వైద్య సిబ్బంది ద్వారా ఉన్నతాధికారులకు తెలిపారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు 108 ద్వారా మెరుగైన వైద్యం కోసం ఖమ్మం



ఆస్పత్రికి తరలించారు. విద్యార్థిని ఆరోగ్య పరిస్థితి బాగానే ఉందని అధికారులు తెలిపారు.

# బొగ్గుగనుల ప్రైవేటీకరణను కాంగ్రెస్ ఆధ్వర్యంలో తీవ్రంగా ఖండిస్తున్నాం

**- బీఆర్ఎస్ నాయకులు హైవే రోడ్డు దిగ్బంధంతో ధర్నాలు చేయడం దుష్ట చర్య**

**- టీపీసీసీ జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణ**

**- బీఆర్ఎస్ నాయకులందరిపై కేసులు నమోదు చేయాలి**



*కొత్తగూడెం, ఏప్రిల్ 8 - ప్రభాతవార్త:* సింగరేణి బొగ్గుగనులను ప్రైవేటీకరణ చేసేందుకు కేంద్రం చేస్తున్న కుట్రలను తాము తీవ్రంగా ఖండిస్తున్నాయని టీపీసీసీ జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణ అన్నారు. స్థానిక బస్టాండ్ సెంటర్‌లోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ప్రైవేటీకరణ, బొగ్గుగనులను అమ్ముకోవడం కీలక పాత్ర బీజేపీ, బీఆర్ఎస్‌లు కలిసి ఆడుతున్న డ్రామా అని, సింగరేణి సంస్థ అభివృద్ధి బాటలో నడిచింది మరలా పూర్వ వైభవం సింగరేణికి కావాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలన్నారు. అధికారంలో ఉంటే ఏ విధంగా అయినా చేయవచ్చా అని ప్రశ్నించారు. ప్రైవేటీకరణ అనేది కపట ప్రేమతో నియోజకవర్గ ఎమ్మెల్యే, మంత్రి, ఎమ్మెలీనసలు, అధికార మదంతో జాతీయ రహదారిపై రోడ్డు దిగ్బంధం చేసునతన్న ధర్నా ఎంత వరకు సబబు అని ప్రశ్నించారు. ధర్నాలు చేస్తే మీరు మీ కనుసన్నల్లో నడిచే మీ పోలీసు యంత్రాంగంతో దౌర్జన్యంగా కేసులు పెట్టి లాకప్‌లో వేస్తారని, ఇప్పుడు జాతీయ రహదారిపై మీరు చేస్తున్న ధర్నాకు పోలీస్ యంత్రాంగం ఎలా పర్మీషన్ ఇస్తారని అడిగారు. సీనియర్ నాయకులు రాయల శాంతయ్య, బొమ్మిడి మల్లికార్జున్, సకినాల వెంకటేశ్వర్లు, జలీల్, నూకల రంగారావు, పల్లపు వెంకటేశ్వర్లు, మనోహర్‌లు పాల్గొన్నారు.




## విభజన హామీలను తుంగలో తొక్కి తెలంగాణకు తీరని అన్యాయం చేసిన మోడీ

**- సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చంద్ర నరేంద్రకుమార్**

*జూలూరుపాడు, ఏప్రిల్ 8 - ప్రభాతవార్త:*



విభజన హామీలను తుంగలో తొక్కి మోడీ తెలంగాణకు తీరని అన్యాయం చేశారని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చంద్ర నరేంద్రకుమార్ అన్నారు. తెలంగాణపై మోడీది సవతి తల్లి ప్రేమ సరికాదని, జూలూరుపాడు మండల కేంద్రంలో సీపీఐ ఆధ్వర్యంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం వదనద మోడీ గో బ్యాక్ అంటూ నినాదాలు చేశారు. తెలంగాణ రాష్ట్రానికి వచ్చే నైతిక హక్కు మోడీకి లేదని అన్నారు. బయ్యారంలో ఉక్కు పరిశ్రమ, రైల్వే కోచ్ ప్రాజెక్టులకు జాతీయ హోదా, గిరిజన యూనివర్సిటి, తెలంగాణకు ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గుండెపిన్ని వెంకటేశ్వర్లు, ఎస్‌కే నాగుల మీరా, ఎల్లంకి మధు, చింతా స్వరాజ్‌రావు, గార్లపాటి వీరభద్రం, చాంద్‌పాషా, గుండెపిన్ని మధు, తాతా నరసింహారావు, కొండ వీరయ్య, నిమ్మటూరి లచ్చయ్య, గార్లపాటి శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పూసుగూడెంలో ఉపాధి పనుల వద్ద కూలీల సమస్యలు తెలుసుకున్న దారబోయిన

*ములకలపల్లి, ఏప్రిల్ 8 ప్రభాతవార్త :*



ములకలపల్లి మండలం పూసుగూడెంలో యూత్ కాంగ్రెస్ నాయకులు కోంద్రు భాస్కర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ యువనేత దారబోయిన రమేష్ శనివారం ఉపాధి పనులు చేస్తున్న కూలీల వద్దకు వెళ్లి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. గ్యాస్ సిలిండర్ ధరలు అధికంగా ఉన్నాయని, పోడు భూములకు పట్టాలు ఇవ్వకపోవడంతో పాటు ఫారెస్టు అధికారులు దౌర్జన్యంగా లాక్కుంటున్నారని, పేదరైతులకు 30 కుంటల రోడ్డు పక్కన భూమి ప్రకృతివనం కోసం లాక్కున్నారని ఆయన దృష్టికి తీసుకురావడంతో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే మీ సమస్యలు పరిష్కారమవుతాయని వారికి ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కోంద్రు భాస్కర్, కుంజా వెంకట్, సున్నం శ్రీను, దుబ్బ మల్లప్ప, షేర్ కృష్ణ, రామిశెట్టి కరుణ, సడియం శోభ, తాటిపల్లి పద్మ, మద్దోజి కోటమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మేరీమాతను దర్శించుకున్న పాలకుర్తి

*ములకలపల్లి, ఏప్రిల్ 8 ప్రభాతవార్త :*



విజయవాడ గుణదల దగ్గర మేరీమాతను ములకలపల్లి మండల కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు పాలకుర్తి రవి శనివారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మేరీమాతకు ప్రత్యేక ప్రార్ధనలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. గుడ్‌ఫ్రైడే సందర్భంగా ఈ ప్రార్ధనలు చేసినట్లు ఆయన తెలిపారు.

# చెంతనే గోదావరి .. నీటి చింతలో గ్రామస్తులు..

**-భగీరథ నీళ్ళు అందక దుమ్ముగూడెం గ్రామస్తుల ఆందోళన**

**-గ్రామంలో రెండు వాటర్ ట్యాంకులు ఉన్నా దాహార్తీతో అల్లాడుతున్న గ్రామస్తులు**

**-ఖాళీ బిందెలతో పంచాయతీ కార్యాలయం వద్ద నిరసన**





దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

అన్ని ఉండి అల్లుడు నోట్లో శని అన్న చందంగా దుమ్ముగూడెం గ్రామంలో చుట్టూర గోదావరి నీళ్ళు, గ్రామంలో రెండు రక్షిత నీటి వాటర్ ట్యాంకులు ఉన్నా దుమ్ముగూడెం గ్రామస్తులు మంచినీళ్ళు అందక తీవ్రమైన ఆందోళన చెందుతున్నారు. శనివారం మిషన్ భగీరథ ద్వారా గ్రామంలో సరిపడా మంచినీళ్ళు అందడం లేదని, ఖాళీ బిందెలతో దుమ్ముగూడెం గ్రామపంచాయతీ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేశారు. చెంతనే గోదావరి ఉండి మంచినీళ్ల కోసం మాకు ఈ చింత ఏంటని పలువురు గ్రామస్తులు అదికారులను ప్రశ్నిస్తున్నారు. గతంలో మిషన్ భగీరథ పథకానికి ముందు దుమ్ముగూడెం గోదావరి నుండి గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో నేరుగా వాటర్ ట్యాంకుకు గోదావరి నీళ్ళు నింపి ఉదయం, సాయంత్రం గ్రామస్తులకు సరిపడా నీళ్ళను గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో అందించేవారు. కాగా మిషన్ భగీరథ పథకం ప్రారంభమై అమలు చేసిన తరువాత అట్టి గోదావరి నీళ్లను నిలుపుదల చేసి శుద్ధమైన నీళ్ళను అందించాలనే ఉద్దేశ్యంతో మిషన్ భగీరథ నీళ్లను గ్రామస్తులకు శుద్ధమైన నీటిని అదికారులు, గ్రామస్తులకు సరఫరా చేస్తున్నారు. గతంలో 90 లక్షల లీటర్ల కెపాసిటీ కలిగిన వాటర్ ట్యాంకుకు అదనంగా మరో 20 లక్షల లీటర్‌ల నీరు సరఫరా చేసే వాటర్ ట్యాంకును మిషన్‌భగీరథ పథకంలో మరో నిర్మించారు. కొన్ని రోజుల పాటు మంచినీటి సరఫరా సక్రమంగా జరిగినప్పటికి ఇటీవల మంచినీటి సరఫరా ప్రజలకు సరిగా అందక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. దుమ్ముగూడెం గ్రామంలోని జాలారివారి వీధి, చాకలివారి వీధి, డబుల్‌బెడ్‌రూం కాలనీ, అంబేద్కర్ ఎస్సీ కాలనీలకు సక్రమంగా నీరు రావడం లేదని యువకులు, గ్రామస్తులు శనివారం నిరసన వ్యక్తం చేశారు. పంచాయతీ కార్యాలయం వద్ద సిబ్బంది ఎవ్వరూ లేకపోవడంతో కార్యాలయంలోని ఖాళీ సీట్లకే మంచినీటి సమస్యపై వినతిపత్రాన్ని అందించారు. దుమ్ముగూడెం గ్రామంలో సుమారు 350ల గృహాలు ఉండగా సగం మంది ప్రజలకు నీరు సక్రమంగా అందడం లేదనే ఆరోపణలు వస్తున్నాయి.




**-రెండు పూటలా నీటిని సరఫరా చేయాలి :** దుమ్ముగూడెం గ్రామంలో ఉన్న ప్రజలకు రెండు పూటలా నీటి సరఫరాను పునఃరుద్దరించాలని గ్రామస్తులు అధికారులకు మొరపెట్టుకుంటు న్నారు. ఒక్క పూట సరఫరా చేస్తే గ్రామం మొత్తం నీటి సరఫరా అందడం లేదని, ఎండా కాలంలో నీటి సమస్య బాగా ఉందని, ప్రత్యామ్నాయంగా గ్రామంలోని, మంచినీటి బోర్లు కానీ, మంచినీటి బావులు కానీ లేవని, కేవలం మిషన్ భగీరథ నీళ్ళపై గ్రామస్తులు ఆధారపడి ఉన్నారని, గ్రామస్తుల దాహార్తిని తీర్చేందుకు మిషన్ భగీరథ అధికారులు, గ్రామపంచాయతీ అధికారులు చర్యలు తీసుకుని దుమ్ముగూడెం గ్రామస్తులకు పూర్తి స్థాయిలో నీటి సరఫరాను పునఃరుద్దరించాలని అదికారులకు దుమ్ముగూడెం గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు.

## అగ్నిప్రమాద బాధితులకు నిత్యావసర సరుకులు పంపిణీ

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :




మండల పరిధిలోని నడికుడి గ్రామ పంచాయతీలో ఉన్న డీ.కొత్త గూడెం గ్రామంలో అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన బాధిత కుటుంబాలకు మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి, డా.తెల్లం వెంకట్రావుల ఆర్థిక సహాయంతో దుమ్ముగూడెం జడ్పీటీసీ తెల్లం సీతమ్మ నిత్యావసర సరుకులను, వంట సామాగ్రిని శనివారం పంపిణీ చేశారు. గత రెండు రోజుల క్రితం డీ.కొత్తగూడెం గ్రామంలో ప్రమాదవశాత్తు అగ్నిప్రమాదంలో నాలుగు పూరిండ్లు దగ్ధమై సర్వం కోల్పోయిన బాధిత కుటుంబాలను పొంగులేటి శ్రీనివాసరెడ్డి వర్గానికి చెందిన నాయకులు, అభిమానులు, బాధిత కుటుంబాలను పరామర్శించారు. బాధితులకు అన్ని విధాలుగా అండగా ఉంటామని వారు భరోసా ఇచ్చారు. ఎంపీటీసీలు సోడె తిరుపతిరావు, మడకం రామారావు, మద్ది వనజ, రైతు బంధు సమితి అధ్యక్షుడు బత్తుల శోభన్‌బాబు, బీఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు పూజారి సూర్యచంద్రరావు, పాల్గొన్నారు.

**-వనవాసి కళ్యాణ పరిషత్ ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ**

డీ.కొత్తగూడెంలో అగ్నిప్రమాద బాధితుల కుటుంబాలకు వనవాసీ కళ్యాణ పరిషత్ సేవా సంస్థ ఆధ్వర్యంలో శనివారం దుప్పట్లను పంపిణీ చేశారు. ఎంపీటీసీ సోడె తిరుపతిరావు చేతులమీదుగా బాధితులకు ఈ దుప్పట్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. వనవాసీ సభ్యులు రాజేష్, శోభన్‌బాబు, కారం శేఖర్, నర్సింహారావు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కొత్తగూడెం ధర్నాకు బయలుదేరిన బీఆర్ఎస్ నేతలు

చర్ల ప్రభాతవార్త:



బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు తెలంగాణ ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు, భద్రాద్రికొత్తగూడెం బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు ఆధ్వర్యంలో శనివారం కొత్తగూడెంలో సింగరేణి ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా చేపట్టిన మహాధర్న కార్యక్రమంలో పాల్గొన్న చర్ల బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సోయం రాజారావు, చర్ల పీఏసీఎస్ చైర్మన్ పరుచూరి రవికుమార్, సర్పంచ్ కాపుల కృష్ణార్జునరావు, మండల యూత్ అధ్యక్షుడు కాకి అనిల్, సహాయ కార్యదర్శి ఆలం ఈశ్వర్, తడికల బుల్లెబ్బాయి, దుబ్బ సమ్మయ్య, పార్టీ సోషల్ మీడియా ఇన్చార్జి పంజారాజు తదితరులు పాల్గొన్నారు.



## సింగరేణి ప్రైవేటీకరణను నిరసిస్తూ ధర్నాకు తరలివెళ్ళిన నాయకులు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



కేంద్ర ప్రభుత్వం సింగరేణికి ప్రైవేటీకరణ చేస్తున్నందుకు నిరసనగా బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కొత్తగూడెంలో జరిగే ధర్నాకు దుమ్ముగూడెం మండల బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు శనివారం తరలి వెళ్ళారు. కొత్తగూడెం జీఎం కార్యాలయం ముందు ధర్నా చేస్తూ బొగ్గు గనులను కేంద్ర ప్రభుత్వం ఇష్టానుసారంగా ప్రైవేటుపరం చేసేందుకు తీసుకున్న నిర్ణయాన్ని వారు ఖండించారు. బీఆర్ఎస్ పార్టీ తెలంగాణ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ పిలుపు మేరకు నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో దుమ్ముగూడెం బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు అన్నె సత్యనారాయణమూర్తి ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు తరలివెళ్ళి ధర్నాలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం ఎంపీపీ రేసులక్ష్మి, కార్యదర్శి కణితి రాముడు, ఎం.డీ.జానిపాషా, తునికి కామేష్, అపకా వీర్రాజు, తెల్లం భీమరాజు, సర్పంచ్‌లు సోడి జ్యోతి, కారం జయ, తెల్లం రామకృష్ణ, కణితి లక్ష్మణ్, జెట్టి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి ప్రైవేటీకరణను నిరసిస్తూ ధర్నాకు తరలివెళ్ళిన బీఆర్ఎస్ శ్రేణులు

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :



కేంద్ర ప్రభుత్వం సింగరేణికి ప్రైవేటీకరణ చేస్తున్నందుకు నిరసనగా బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కొత్తగూడెంలో జరిగే ధర్నాకు బూర్గంపహాడ్ మండల బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు శనివారం తరలి వెళ్ళారు. కొత్తగూడెం జీఎం కార్యాలయం ముందు ధర్నా చేస్తూ బొగ్గు గనులను కేంద్ర ప్రభుత్వం ఇష్టానుసారంగా ప్రైవేటుపరం చేసేందుకు తీసుకున్న నిర్ణయాన్ని వారు ఖండించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ బూర్గంపహాడ్ మండలం కార్యకర్తలు, నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఈస్టర్ పండుగ సందర్భంగా అన్నదానం

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :

రబ్బునిమినిస్ట్రీస్ పరిచర్య గౌతమి పురం బూర్గంపహాడ్ పాస్టర్ ఎం.రవి, సంఘ సభ్యులు ఆధ్వర్యంలో ఈస్టర్ పండుగ సందర్భంగా అనాదుల, వృద్ధుల, దివ్యాంగుల ఆశ్రయం నిర్వహకులు సరోజిని భద్రాచలం నందు ఆశ్రయంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పాస్టర్ రవి మాట్లాడుతూ.. ఏసుక్రీస్తు వారి బోధలో ప్రేమతత్వం ఇమిడి ఉందని, దిక్కులేని వారిని ఆదుకోవాలని, వారిని ఇలా చేస్తే నిజమైన నిష్కలంకమైన భక్తిని కలిగి ఉంది. అనేకులకు పంచగలమని పరిశుద్ధ గ్రంథమైన బైబిల్‌లో రాయబడి ఉందని తెలిపారు.



# కలెక్టర్‌ను తనిఖీ చేసిన కానిస్టేబుల్

## - టెన్త్ పరీక్షా కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్



*ఖమ్మం, ఏప్రిల్ 8 (ప్రభాతవార్త):*

పదవ తరగతి పరీక్షా కేంద్రాలను పరిశీలించేందుకు వెళ్లిన జిల్లా కలెక్టర్‌ను గేటు వద్ద డ్యూటీలో ఉన్న కానిస్టేబుల్ తనిఖీ చేశారు. జిల్లా కలెక్టర్ అయినా.. పరీక్ష రాసే విద్యార్థి అయినా.. ఎవరైనా సరే పరీక్షా హాల్లోకి వెళ్తున్నారంటే విధినిర్వహణలో భాగంగా క్షుణ్ణంగా తనిఖీ చేయడం డ్యూటీలో ఉన్న సిబ్బంది బాధ్యత. కలెక్టర్ సైతం అందుకు మినహాయింపు కాదని, క్షుణ్ణంగా తనిఖీ చేసుకోవచ్చని రెండు చేతులు పైకెత్తి కానిస్టేబుల్‌కు కలెక్టర్ సహకరించడం విశేషం. కలెక్టర్ అనే భావన లేకుండా డ్యూటీలో అందరూ సమానులేనని, అందుకు ఎవరూ మినహాయింపు కాదని నిరూపిస్తూ కానిస్టేబుల్‌కు తనిఖీ చేసుకునేందుకు సహకరించడం అందరినీ ఆకట్టుకుంది. ఖమ్మం నగరంలోని జెడ్పీ సెంటర్ సమీపంలో ఉన్న జమ్మిబండ ప్రాథమిక ఉన్నత పాఠశాల వద్ద శనివారం ఈ సన్నివేశం చోటుచేసుకుంది. పదవ తరగతి పరీక్షల పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. నగరంలోని జమ్మిబండ ప్రాంతంలో ఉన్న నారాయణ స్కూల్, జ్యోతి బాలమందిర్ హైస్కూల్లో ఏర్పాటు చేసిన పదవ తరగతి పరీక్షా కేంద్రాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి పరీక్ష జరుగుతున్న సరళిని పరిశీలించారు. పరీక్షా కేంద్రాల్లో కనీస మౌళిక సదుపాయాల కల్పనతో పాటు సిట్టింగ్ స్క్వాడ్, ఫ్లయ్యింగ్ స్క్వాడ్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. పరీక్షా కేంద్రాల్లో సెల్‌ఫోన్‌తో లోనికి ఎవ్వరినీ అనుమతించవద్దని, చీఫ్ సూపరింటెండెంట్‌ల నుండి పరీక్షా విధుల్లో ఉన్న అందరినీ, వైద్య సిబ్బందితో సహా ప్రతి ఒక్కరినీ తనిఖీలు చేసి అనుమతించాలని సూచించారు. అదేవిధంగా కిటికీలు, ప్రహరిగోడ సరిగ్గా లేనిచోట భద్రతా సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా పరీక్షలు సజావుగా జరిగేలా చూడాలన్నారు.







## మూడు తులాల బంగారుగొలుసు అపహరణ

*ఇల్లెందు రూరల్, ఏప్రిల్ 8 - (ప్రభాతవార్త):*

మండలంలోని ఒడ్డుగూడెం గ్రామ పంచాయతీ ఒడ్డుగూడెం గ్రామంలో గత రాత్రి బింగి వీరయ్య, పిచ్చమ్మ దంపతులు నిద్రిస్తున్న సమయంలో గుర్తు తెలియని వచ్చి మూడు తులాల బంగారు గొలుసును పిచ్చమ్మ మెడ నుంచి కత్తిరించాడు. దీంతో హడావుడిగా లేచిన పిచ్చమ్మ తన భర్తత వీరయ్యకు చెప్పడంతో వారు లబోదిబోమన్నారు. ఆ సమయంలో దొంగ పారిపోవడం జరిగింది. ఈ సంఘటన తెలుసుకున్న చుట్టుపక్కల వారు అందరూ కలిసి డయల్ 100కు ఫోన్ చేశారు. శనివారం ఉదయం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.



## ఆరాధన టీవీ ఆధ్వర్యంలో రన్‌ఫర్ జీసస్

*ఖమ్మం కార్పొరేషన్, ఏప్రిల్ 8 (ప్రభాతవార్త):*




ఆరాధన టీవీ, ఖమ్మం జిల్లా నగర దేవుని సేవకుల ఆధ్వర్యంలో శనివారం రన్‌ఫర్ జీసస్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి నగర మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, పల్లా రాజశేఖర్‌లు ముఖ్య అతిథులుగా హాజరై జెండా ఊపి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఈస్టర్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం నగర దేవుని సేవకులు సిహెచ్. రమేష్, మందా తిమోతి, సంజీవరావు, యం. చిన్ని, డేవిడ్, రవికిరణ్, సామ్యేల్, ఇమ్మానుయేల్, జగన్, బాలస్వామి, సత్యం, రవీందర్, రమేష్ పాల్, జకర్యా, హనుమంతరావు, విజయరాజ్, సురేష్, జీవరత్నం తదితరులు పాల్గొన్నారు.

## చర్లలో పల్లెపల్లెకు ఓబీసీ... గడపగడపకు బీజేపీ కార్యక్రమం

### - పాల్గొన్న జాతీయ మీడియా కో ఆర్డినేటర్ రంగాకిరణ్

*భద్రాచలం, ఏప్రిల్ 8 - (ప్రభాతవార్త):*



అన్ని వర్గాల ప్రజల అభివృద్దే బీజేపీ లక్ష్యం అని బీజేపీ జాతీయ మీడియా కో ఆర్డినేటర్ రంగా కిరణ్, జిల్లా ఓబీసీ అధ్యక్షుడు ఆకుల నాగేశ్వరరావులు అన్నారు. భద్రాచలం నియోజకవర్గ వ్యాప్తంగా పల్లెపల్లెకు ఓబీసీ... ఇంటింటికీ బీజేపీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం ఓబీసీల అభివృద్ధి కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. ప్రధాని మోదీ అన్ని వర్గాల ప్రజల అభివృద్ధికి సంక్షేమ పథకాలు చేపడుతూ దేశ ప్రజల మన్నన పొందుతున్నారని అన్నారు. మొట్టమొదటి సారి కేంద్రంలో 27 మంది ఓబీసీలకు మంత్రివర్గంలో స్థానం కల్పించిన ఘనత నరేంద్రమోడీకి దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో బిట్రగుంట క్రాంతికుమార్, చెరుకూరి సతీష్‌కుమార్, గంధం నాగేంద్రప్రసాద్, సురేష్, దేవరపల్లి వెంకటేశ్వర్లు, చింతలచెర్వు శ్రీనివాసరావులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా జేఈఈ మెయిన్స్ పరీక్ష

*సుజాతనగర్, ఏప్రిల్ 8 - (ప్రభాతవార్త):*

మండలంలోని వేపలగడ్డలో ఉన్న అబ్దుల్‌కలాం ఇంజనీరింగ్ కళాశాలలో జేఈఈ మెయిన్స్ రెండో రోజు పరీక్ష ప్రశాంతంగా జరిగింది. పరీక్షా కేంద్రాన్ని కొత్తగూడెం ఆర్డీవో స్వర్ణలత సందర్శించారు. పరీక్షా కేంద్రం వద్ద ఏర్పాట్లు, పరీక్ష జరిగే విధంగా గురించి టీసీఎస్ ప్రతినిధులను అడిగి తెలుసుకున్నారు. ఉదయం పరీక్షకు 70 మంది అభ్యర్థులకు 65 మంది హాజరవ్వగా 5 మంది గైర్హాజరయ్యారు. మధ్యాహ్నం పరీక్షకు 70 మంది అభ్యర్థులకు 68 మంది హాజరయ్యారు. ఇద్దరు గైర్హాజరయ్యారు. పరీక్ష హాజరయ్యే అభ్యర్థులకు ఎటువంటి ఇబ్బందులు ఎదురవకుండా కళాశాల యాజమాన్యం ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సీతారాం ప్రసాద్, ఆర్ఐ కాంతారావు, ఏవో శ్రీకాంత్‌లు పాల్గొన్నారు.




## తాగునీటి కొరకు నూతన వాటర్ ట్యాంక్

*ఖమ్మం కార్పొరేషన్, ఏప్రిల్ 8 (ప్రభాతవార్త):*



ఖమ్మం నగరంలో తాగునీటి అవసరాలు తీర్చేందుకు గాను రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఆదేశానుసారం నూతన వాటర్ ట్యాంక్ నిర్మాణం చేయనున్నారు. దీనిలో భాగంగా శనివారం నగరంలోని సీక్వెల్ రోడ్‌లోని ఫిల్టర్ బెడ్స్ ప్రక్కన ఖాళీ స్థలాన్ని 41వ డివిజన్ కార్పొరేటర్ కర్నాటి కృష్ణ, మున్సిపల్ కార్పొరేషన్ ఎస్ఈ రంజిత్‌లు పరిశీలించారు. పబ్లిక్ హెల్త్ డిఈ నవీన్ కుమార్, ఏఈ హుస్సేన్, సాంబశివరావు, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఒలంపియాడ్‌లో స్మార్ట్‌కిడ్జ్ విద్యార్థుల ప్రభంజనం

*ఖమ్మం విద్యావిభాగం, ఏప్రిల్ 8 (ప్రభాతవార్త):*



స్థానిక స్మార్ట్‌కిడ్జ్ పాఠశాల విద్యార్థులు ఇంటర్నేషనల్ ఒలంపియాడ్ ఫలితాల్లో ప్రభంజనం సృష్టించారు. ఇంటర్నేషనల్ ఎస్ఓఎఫ్ సంస్థ గోల్డ్‌మెడల్స్‌ను పాఠశాలకు చెందిన విద్యార్థులు ఆద్య, జయదీప్ వర్మ, శతాన్వ, సహస్ర, అభయ్ కృష్ణ, నిరూప, సుదేక్ష, జస్విన్, సన్వి, నిహాల్‌తేజ్, హుమేరా అప్స, అభిరాంరెడ్డి, యశ్విని, నితిక, యోగాన్స్, పునర్వి హాస్వికారావు, కార్తికేయరెడ్డి, మోహిత్‌రెడ్డి, మోహిత్‌దన్వి, కుందనికా, సాయి మిదినిష్‌లు సాధించారు. 25 మందికి ఇంటర్నేషనల్ మెడల్స్, నలుగురికి జోనల్ లెవెల్ టాపర్ మెడల్స్, 78 మందికి జోనల్ లెవెల్ డిస్టింక్షన్ మెడల్స్, 50 మందికి స్కూల్ లెవెల్ ఎక్సలెన్సీ గోల్డ్‌మెడల్స్‌లను పాఠశాల విద్యార్థులు సొంతం చేసుకున్నారు. వివిధ ఒలంపియాడ్ టెస్ట్‌లలో మెడల్స్ అందుకున్న విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణచైతన్య, డైరెక్టర్ సుకన్య, ప్రిన్సిపాల్ విజయ కుమారి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య టెక్నో స్కూల్ విద్యార్థుల ఉత్తమ ప్రతిభ

*ఖమ్మం విద్యావిభాగం, ఏప్రిల్ 8 (ప్రభాతవార్త):*



మామిళ్లగూడెంలోని శ్రీ చైతన్య టెక్నో స్కూల్లో ఐఎన్‌టి ఎస్ఓ 2వ స్థాయి పరీక్షా ఫలితాల్లో శ్రవణ్ సాయి రెండవ బహుమతి(ఫైర్‌బోల్ట్ స్మార్ట్ వాచ్), కె. కీర్తన నాల్గవ బహుమతి (స్కై బ్యాగ్స్ బ్యాక్ ప్యాక్), డి. ధ్యుమన్ ఐదవ బహుమతి (సింగర్స్ ఎస్10 హెడ్‌సెట్), కన్సోలేషన్ కె. నాగనిత్యశ్రీ, యం. శివ కార్తీక్ (వ్యాక్యూమ్ ఫ్లాస్క్), అదేవిధంగా కన్సోలేషన్ క్లాస్‌మేట్ జామెంట్రీ బాక్స్-9, సింగర్స్ హెచ్ 500 హెడ్‌సెట్-15 గోల్డ్ మెడల్స్ పొల్-9 గెలుచుకున్నారు. ప్రతి కనబర్చిన విద్యార్థులను పాఠశాల యాజమాన్యం అభినందించారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, డీజీఎం చేతన్, ఆర్.ఐ. జయప్రకాష్, ప్రిన్సిపాల్ నీరజ, అకాడమీ కోఆర్డినేటర్ నాగేందర్, ప్రైమరీ జోనల్ కోఆర్డినేటర్ పార్వతి, డీన్ అఖిల్‌రాజ్, ఐఎన్‌టీఎస్ఓ ఇంఛార్జి నవనీత, ప్రైమరీ ఇంఛార్జ్ ఝాన్సీ, విద్యార్థినీ, విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.




## బాధిత కుటుంబానికి కళాశాల ప్రిన్స్‌పాల్ చేయూత

అశ్వాపురం,ఏప్రిల్08,ప్రభాతవార్త.



అమ్మగారిపల్లి పంచాయతీలోని అణుశక్తినగర్‌కు చెందిన బింగి వెంకటేశ్వర్లు పూరిల్లు శుక్రవారం రాత్రి అగ్నికి ఆహుతి కావడంతో, శనివారం అశ్వాపురం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్స్‌పాల్ నలగట్ల సత్యప్రకాష్ నిరాశ్రయులను పరామర్శించి నిత్యావసర వస్తువులు,ఆర్థికసాయం అందజేశారు.ఈ సందర్భంగా ఆయనకు బాధిత కుటుంబసభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

## బొజ్జ మృతి కార్మికలోకానికి తీరనిలోటు

అశ్వాపురం,ఏప్రిల్08,ప్రభాతవార్త.



ఎఐటీయూసీ మండల నాయకుడు,సీనియర్ తాపీమేస్త్రీ బొజ్జ కోటేశ్వరరావు మరణం కార్మికలోకానికి తీరనిలోటని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొల్లోజు అయోధ్య అన్నారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని శ్రీకాళహస్తి వద్ద శుక్రవారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన బొజ్జ పార్థివదేహాన్ని చవిటిగూడెం తరలించగా,శనివారం సీపీఐ,ఎఐటీయూసీ నాయకులు సందర్శించి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గసభ్యులు కమటం వెంకటేశ్వరరావు,నియోజకవర్గ కార్యదర్శి సరెడ్డి పుల్లారెడ్డి, అశ్వాపురం మండల కార్యదర్శి అనంతనేని సురేష్,సహాయ కార్యదర్శి దంతాల జగదీష్,ఎఐటీయూసీ జిల్లా కార్యదర్శి వేల్పుల మల్లికార్జున్, మేలాపురం సురేందర్‌రెడ్డి,రాయపూడి రాజేష్,ఈనపెల్లి పవన్‌సాయి, ముత్తబోయిన వెంకటేశ్వర్లు,అక్కినపల్లి నాగేంద్రబాబు,మద్దుశెట్టి నర్సింహారావు, నాగేశ్వరరావు,తాపీమేస్త్రీలు చుంచు వీరాలు,సర్వ కృష్ణ, పసుల ప్రభాకర్,భాగవతపు సతీష్,బోళ్ల రమణయ్య,వీరబోయిన జయంతి, అచ్చమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మద్యం మత్తులో హడలెత్తించిన లారీ డ్రైవర్

### -స్కూల్ బస్సుకు తప్పిన పెనుతప్పిన ప్రమాదం

మణుగూరు క్రైమ్,ఏప్రిల్ 08 ప్రభాతవార్త:

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని రాజుపేట గ్రామం ప్రధాన రహదారిపై శనివారం మద్యం మత్తులో లారీ డ్రైవర్ ప్రజలను,వాహనదారులను భయభ్రాంతులకు గురిచేశాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మద్యం మత్తులో ఉన్న లారీ డ్రైవర్ మణుగూరు నుంచి ఓసికి లారీని అతివేగంగా,ఇష్టానుసారంగా నడుపుతూ సింగరేణి సంస్థ జనావాసాల్లోకి వెళ్లకుండా ఏర్పాటు చేసిన భారీ కేట్లను ఢీ కొట్టి హల్‌చల్ సృష్టించాడు. లారీ ముందు భాగం భారీకేట్‌లో ఇరుక్కుంది. దీంతో ప్రజలు మరింత భయాందోనలకు గురైయ్యారు. ఇదే సమయంలో స్కూల్ పిల్లలతో వచ్చిన స్కూల్ వ్యాన్ సడన్ బ్రేక్ వేయడంతో ప్రమాదం నుంచి తప్పించుకున్నారు. లారీ డ్రైవర్లు నిబంధనలకు విరుద్ధంగా నడుపుతూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# మహాధర్నాకు తరలిన బీఆర్ఎస్ నాయకులు

మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్ 8:

సింగరేణి సంస్థ ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన మహా ధర్నాకు పినపాక నియోజకవర్గం నుండి భారీ సంఖ్యలో తరలి వెళ్లారు. మణుగూరు, పినపాక, కరకగూడెం, అశ్వాపురం, బూర్గంపాడు మండలాలతోపాటు మణుగూరు ఏరియా నుండి బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు భారీ సంఖ్యలో బస్సులు, ప్రత్యేక వాహహాల ద్వారా తరలి ధర్నా కార్యక్రమంలో పాల్గొన్నారు. తొలుత మణుగూరు మండల కేంద్రంలో మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు, మణుగూరు ఏరియా పీవీ కాలనీలో టీబీజీకేఎస్ బ్రాంచి ఉపాధ్యక్షులు వి.ప్రభాకర్‌రావు జెండా ఊపి వాహనాలను ప్రారంభించారు. అనంతరం పెద్ద ఎత్తున బస్సులు, ప్రత్యేక వాహనాల్లో కొత్తగూడెం తరలి వెళ్లినట్లు వారు తెలిపారు.






## ఆపరేషన్ చేసి 3కిలోల కణితి తొలగింపు



మణుగూరు రూరల్,ఏప్రిల్ 08 ప్రభాతవార్త:

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు ప్రభుత్వ వంద పడకల ఆసుపత్రిలో అరుదైన శస్త్ర చికిత్సను ప్రభుత్వ వైద్యులు నిర్వహించారు. మండల కేంద్రంలోని సుందర్యనగర్ కుంకుడు చెట్ల గుంపు ప్రాంతానికి చెందిన ఉల్లి రమాదేవి అనే మహిళ గత కొంత కాలంగా తీవ్ర కడుపు నొప్పితో బాధపడుతోంది. శనివారం రామాదేవి భర్త రామారావు ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులను సంప్రదించగా రామాదేవికి పరీక్షలు నిర్వహించిన ఆసుపత్రి సూపరిండెంట్ జనరల్ సర్జన్ డాక్టర్ విజయకుమార్,గైనకాలజిస్ట్ డాక్టర్,ఆనందరావులు శస్త్ర చికిత్స చేసి గర్భసంచితో పాటు సుమారు 3 కిలోల కణితిని తొలగించి మహిళ ప్రాణాపాయం నుంచి కాపాడారు. శస్త్ర చికిత్స అనంతరం పేషంట్ రమాదేవి ఆర్యోగం నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు.

## అన్ని విభాగాల కాంట్రాక్టు కార్మికులకు మజ్జిగ పంపిణీ చేయాలి

### -మణుగూరు ఏరియా డీజీఎం(పర్సనల్)కు ఇఫ్టూ నాయకుల వినతి

మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్ 8:

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో పని చేస్తున్న అన్ని విభాగాల కాంట్రాక్టు కార్మికులకు మజ్జిగ, ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేయాలని కోరుతూ ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో శనివారం ఏరియా డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మంగీలాల్, సామేలు, ప్రసాద్, నాగేశ్వరరావు, తిరుపతిరావు, మహర్షి, ఖాదర్‌బాబు తదితరులు పాల్గొన్నారు.



## నల్లబ్యాడ్జీలతో నిరసన

మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్ 8:



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో శనివారం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో సింగరేణిలో బొగ్గు బ్లాకుల ప్రైవేటీకరణ, కాంట్రాక్టీకరణను నిరసిస్తూ అన్ని మైన్స్, డిపార్టుమెంట్లలో పని చేస్తున్న కార్మికులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్రాంచి సెక్రటరీ వై.రాంగోపాల్, ఎంవీ రాంనర్సయ్య, నంబూరి శ్రీనివాస్, మేకల ఈశ్వర్, రవి, సుధాకర్, శ్రీనివాస్, పుల్లారావు తదితరులు పాల్గొన్నారు.

## భద్రాచలం గ్రామపంచాయతీ ఎన్నికల నోటిఫికేషన్ తక్షణమే విడుదల చేయాలి -జీఎస్‌పీ

చర్ల ప్రభాతవార్త:

చర్ల మండల కేంద్రంలో శనివారం లక్ష్మీ కాలనీ గ్రామంలో తోలే మల్లయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో గోండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు పాయం సత్యనారాయణ మాట్లాడుతూ.. రాజ్యాంగం ప్రకారంగా హైకోర్టు తెలంగాణ రాష్ట్రంలోని భద్రాచలంలో గ్రామపంచాయతీ ఎన్నికలు ఎందుకు నిర్వహించడం లేదని రాష్ట్ర ప్రభుత్వాన్ని గట్టిగా ప్రశ్నించినందుకు ప్రభుత్వం అసెంబ్లీలో పంచాయతీరాజ్ ఎక్స్టెన్షన్ చట్టం సవరణ 1996 ప్రకారం సవరణ చేసి జీవో నెంబర్ 45 విడుదల చేసిందని అన్నారు. టెంపుల్ సిటీ పేరుతో ఐదవ షెడ్యూల్ ప్రాంతాన్ని విచ్ఛిన్నం చేసేందుకు వలసవాదులు కుట్రలు పన్నుతున్నారని, ప్రతిరోజు రామాలయంకు భక్తులు వస్తూ ఉంటారని, శ్రీరామనవమికి రెండు కోట్ల ఆదాయం వచ్చిందని ఆ ఆదాయంతో గుడి అభివృద్ధి చేసుకోవచ్చని అన్నారు. గుడి అభివృద్ధిని బూసిగా చూపించి ఆదివాసీ చట్టాలను, నిర్వీర్యం చేయుటకు వలసవాదుల కుట్రలో భాగంగానే మున్సిపాలిటీ చేయాలని దురుద్దేశ్యంతో అన్ని పార్టీలు ఆదివాసీ చట్టాలను విస్మరించి ముందుకు పోతున్నారని ఆరోపించారు. ఈ సమావేశంలో తరుణ్, ఇరప ధర్మరాజు, వెలుగుల కన్నరాజు, బెండబోయిన శేషగిరి తదితరులు పాల్గొన్నారు.



# ప్రజాపంథా కార్యాలయంపై న్యూడెమోక్రసీ దాడులు అమానుషం



ఇల్లెందు, ప్రభాతవార్త : సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా కార్యాలయంపై న్యూడెమోక్రసీకి చెందిన ఆవునూరి మధు, తుపాకుల నాగేశ్వరరావు, బండారి ఐలయ్యల ఆధ్వర్యంలో అర్ధరాత్రి కార్యాలయంలోకి ప్రవేశించి రాతిగోడను ధ్వంసం చేసి తోరణాలు, జెండాలు కట్టి కార్లాయాన్ని ఆక్రమించుకొనేందుకు పాల్పడిన దుశ్చర్యను ప్రజలు ప్రజాస్వామిక వాదులు ఖండించాలని ఇల్లెందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య, ప్రజాపంథా రాష్ట్ర నాయకులు రాయల చంద్రశేఖర్, జిల్లా కార్యదర్శి కెచ్చల రంగారెడ్డి, రాష్ట్ర నాయకులు చిన్న చంద్రన్నలు తెలిపారు. శనివారం పార్టీ కార్యాలయంలో వారు మాట్లాడారు. గత సంవత్సరం క్రితం న్యూడెమోక్రసీ పార్టీ, ప్రజాపంథా పార్టీగా విడిపోయి రెండు పార్టీలుగా కొనసాగుతున్న విషయం ప్రజలకు తెలుసన్నారు. ఇల్లెందులో పాత కార్యాలయం, పార్టీ రాష్ట్ర నాయకుడు ఎల్లన్న విజ్ఞాన కేంద్రం పేరుతో మరో కార్యాలయం కొనసాగుతున్న విషయం పార్టీ చీలిక అనంతరం పాత కార్యాలయానననఇన న్యూడెమోక్రసీ మధు వర్గం ఆక్రమించుకుని తిష్ట వేసిదని, గుమ్మడి నర్సయ్య, అరుణక్క, రాయల చంద్రశేఖర్ లాంటి వారిని కూడా కార్యాలయంలోకి రానీయకుండా అడ్డుకుంటూ వస్తున్నారని తెలిపారు. అసంపూర్తిగా ఆగిపోయి ఉన్న ఎల్లన్న విజ్ఞాన కేంద్రాన్ని కేంద్రంగా చేసుకొని సంవత్సర కాలంగా ఇదే కార్యాలయంలో ప్రజాపంథా నాయకత్వం కొనసాగుతుందని వివరించారు. ఈ కార్యాలయానికి తలుపులు, ఫ్లోరింగ్, కరెంట్ వైరింగ్ తదితర పనులన్నీ చేయించుకొని ఇందులో కొనసాగుతుండగా, శనివారం తెల్లవారుజామున ఒంటిగంట ప్రాంతంలో మధు వర్గం మూకా ప్రవేశించి విధ్వంసానికి పాల్పడ్డారని ఆరోపించారు. ఇదేం పద్ధతని ప్రశ్నించిన కార్యకర్తలు, నాయకులపై దాడులకు తెగబడ్డారని ఆరోపించారు. కార్యాలయానికి సంబంధించిన ట్రస్ట్ సభ్యులు అంతా ప్రజాపంథాతోనే కొనసాగుతున్నందున చట్టపరమైన హక్కులు నైతిక హక్కు ప్రజాపంథాకే ఉందని తెలిపారు. ఇలాంటి దాడులు దౌర్జన్యాలతో బెదిరేది లేదని తగిన విధంగా స్పందించాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఇప్పటికైనా దాడులు, దౌర్జన్యాలను మానుకోవాలని హితవు పలికారు. ఇలాంటి అనైతిక గుండాగిరికి స్వస్తి చెప్పాలని విజ్ఞప్తి చేశారు. ఈ దాడులను ప్రజలు, ప్రజాస్వామిక వాదులు ఖండించాలని కోరారు. సమావేశంలో నాయకులు మాచర్ల సత్యం, నాయిని రాజు, పూనెం కుమార్, యాకూబ్‌షావలి, ఆజాద్, డి.ప్రసాద్, జాటోత్ కృష్ణ, బుర్ర వెంకన్న, ఈసం శంకర్, సావిత్రి తదితరులు పాల్గొన్నారు.

# మోదీ పర్యటనకు నిరసనగా నల్లబ్యాడ్జీలతో ధర్నా



ఇల్లెందు, ప్రభాతవార్త : ప్రధాని నరేంద్ర మోదీ తెలంగాణ పర్యటనకు నిరసిస్తూ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కోయగూడెం ఉపరితలగనిలో నల్లబ్యాడ్జీలు ధరించి ప్రాజెక్టు కార్యాలయ ఆవరణలో కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ధర్నా చేశారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి డివిజన్ కార్యదరిశ్ర ఎండి నజీర్ అహ్మద్ మాట్లాడుతూ తెలంగాణలో ప్రధాన మంత్రి పర్యటనను వ్యతిరేకిస్తున్నామని తెలిపారు. బొగ్గు గనుల ప్రవేటీకరణను కేంద్ర ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని, పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నాలుగు కోడులుగా మార్చి కార్మికులపై నల్ల చట్టాలను ప్రయోగిస్తూ కార్మిక హక్కులను కాలరాస్తున్న కేంద్ర ప్రభుత్వ విధానాలను తీవ్రంగా వ్యతిరేకిస్తూన్నామన్నారు. వెంటనే ఆ నల్ల చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పదో వేజు బోర్డు కాలపరిమితి ముగిసి 21 నెలలు కావస్తున్నా, ఇప్పటి వరకు వేజు బోర్డు సమస్యను పరిష్కరించడంలో జాప్యాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని వెంటనే 11వ వేజ్ బోర్డును అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. విదేశాలలో ఆదానికి చెందిన బొగ్గు గనులకు సంబంధించిన బొగ్గును 10 శాతం దిగుమతి చేసుకోవాలని, కేంద్ర ప్రభుత్వ ఆంక్షలను ఖండిస్తున్నామని తెలిపారు. రూ.కోట్ల లాభం చేకూర్చే విధంగా కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ఏఐటీయూసీ ఖండిస్తుందని తెలిపారు. కార్మిక వ్యతిరేక విధానాలను మానుకోవాలని కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో డీజేఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు గుగులోత్ కృష్ణ, సహాయ కార్యదర్శి కొంగర వెంకటేశ్వర్లు, వెంకటనర్సయ్య, ఎస్సీ, ఎస్టీ రాష్ట్ర కార్యదర్శి భూక్యా నాగేశ్వరరావు, జోగారావు, కిశోర్, బాలాజి, షబ్బీర్, కనకరాజు, పవన్, దేశావత్ శ్రీనివాస్, సర్వర్, రామస్వామి, వస్సూద్దీన్, శ్రీనివాస్, నాగేశ్వరరావు, రామకృష్ణాచారి, బొజ్జా రామస్వామి, ఉపేందర్‌లు పాల్గొన్నారు.

## ప్రజా పోరుయాత్రను విజయవంతం చేయండి

కామేపల్లి, ఏప్రిల్ 8 ప్రభాతవార్త: ప్రజా పోరుయాత్రలో అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని సీపీఐ మండల కార్యదర్శి పుచ్చకాయల వెంకటేశ్వర్లు పార్టీ శ్రేణులకు,ప్రజలకు పిలుపు నిచ్చారు.ప్రజాపోరు యాత్ర ఈనెల 15న సాయంత్రం 6గంటల నుండి కామేపల్లి మండలం లోని జోగ్గూడెం, ఊట్కూరు, కామేపల్లిలో సాగుతుందన్నారు.రాత్రి 9గంటలకు ముచ్చర్ల వరకు యాత్ర సాగనుందని తెలిపారు.ప్రజా పోరుయాత్రకు సంబంధించినప్రచార పోస్టర్లను ముచ్చర్ల లక్ష్మీ ఫంక్షన్ హాల్‌లో శనివారం ఆవిష్కరించిన అనంతరం ఆయన ప్రసంగించారు.ఈ కార్యక్రమంలో జిల్లా సీపీఐ మహిళా కార్యవర్గ సభ్యురాలు, ఊట్కూరు ఉప సర్పంచ్ ఏపూరి లతాదేవి, మండల సహాయ కార్యదర్శులు శతకోటి సత్యనారాయణ, బండి



శ్రీను, మండల రైతు సంఘం కార్యదర్శి సిరిపురపు ప్రభాకర్, మండల నాయకులు పుచ్చకాయల చిన్న వెంకటేశ్వర్లు, వంకాయలపాటి ప్రసాద్, మాజీ ఊట్కూరు ఉప సర్పంచ్ షేక్ హుస్సెన్, వరికొల్లు సైదులు, చంద్ర పుల్లయ్య, జక్కంపూడి వెంకటేశ్వర్లు, షేక్ షమిల్, నామ అప్పారావు, షేక్ రహీంతుల్లా తదితరులు పాల్గొన్నారు.

# ప్రేమ జంటకు పోలీసులు కౌన్సెలింగ్

## గ్రామ పెద్దల సమక్షంలో వివాహం

కామేపల్లి, ఏప్రిల్ 8 ప్రభాతవార్త: కామేపల్లి పోలీసు స్టేషన్‌లో ప్రేమ జంటకు పోలీసులు శనివారం కౌన్సిలింగ్ నిర్వహించారు.దీంతో గ్రామ పెద్దల సమక్షంలో ఆ జంట వివాహం చేసుకుంది.అందుకు సంబంధించిన వివరాలు ప్రేమ జంట, గ్రామస్తుల కథనం మేరకు ఇలా ఉన్నాయి.మండల పరిధిలోని బర్లగూడెం గ్రామానికి చెందిన భూక్యా సురేష్ సునావత్, ఫరోషన్ ఇరువురు ప్రేమించుకున్నారు.పెళ్ళి కూడా చేసుకోవాలని నిర్ణయించుకున్నారు.అయితే ప్రియుడు సురేష్‌కు రైల్వే విభాగంలో ఉద్యోగం రావడంతో అదనపు కట్నం కొరకు ఆశపడి మరో యువతని పెళ్ళి చేసుకునేందుకు పూనుకున్నాడు.ఈ విషయాన్ని హైదరాబాదులో బీటెక్ చదువుతున్న ప్రియురాలు ఫరోషన్ తెలుసుకొని హుటాహుటిన స్వగ్రామానికి విచ్చేసి ప్రియుడి ఇంటి ముందు 2రోజుల పాటు మౌనదీక్ష నిర్వహించింది. తాను ప్రేమించిన యువకుడు సురేష్‌తో పెళ్ళి చేసేంతవరకు దీక్ష నిర్వహిస్తానని స్పష్టం చేసింది.ఆ యువతికి కుటుంబీకులు, బంధువులు, గ్రామస్తులు, రాజకీయ పక్షాల శ్రేణులు బాసటగా



నిలిచారు.దీంతో ప్రియురాలి మౌన దీక్షతో ప్రియుడు దిగివచ్చాడు.వివాహ వయస్సు కలిగిన వారి ఇరువురికి పోలీసులు కౌన్సిలింగ్ నిర్వహించారు.అనంతరం ఆ ప్రేమ జంట గ్రామ పెద్దల సమక్షంలో వివాహం చేసుకున్నారు.




## బీజేపీ హటావో.. సింగరేణి బచావో..
## - ధర్నాలో ఇల్లెందు ఎమ్మెల్యే



ఇల్లెందు, ప్రభాతవార్త : బీజేపీ హటావో.. సింగరేణి బచావో.. నినాదంతో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు ఇచ్చిన పిలుపు ఇల్లెందు నుంచి బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఇల్లెందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ సారథ్యంలో ఇల్లెందు నుంచి కదలి వెళ్లి కొత్తగూడెంలో నిర్వహించిన సింగరేణి బొగ్గు గనుల ప్రవేటీకరణని వ్యతిరేకిస్తూ మహాధర్నాలో పాల్గొన్నారు. ఎమ్మెల్యేతో పాటు జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ దిండిగాల రాజేందర్, పలువురు నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మహాధర్నాకు తరలిన టీబీజీకేఎస్ నాయకులు



ఇల్లెందు, ప్రభాతవార్త : ఇల్లెందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ పిలుపు మేరకు ఇల్లెందు టీబీజీకెఎస్ ఉపాధ్యక్షుడు ఎస్.రంగనాథ్ నాయకత్వంలో కొత్తగూడెంలో నిర్వహించిన మహాధర్నాకు ఇల్లెందు నుంచి పెద్ద సంఖ్యలో తరలి వెళ్లారు. ఈనెల 29,30 తేదీల్లో సింగరేణి ప్రాంతంలో జరిగే బొగ్గు బావుల వేలానికి వ్యతిరేకంగా సింగరేణి అభివృద్ధి చేసిన గనులు సింగరేణికి ఇవ్వాలని డిమాండ్ చేస్తూ కార్మికులు నాయకులు కథం తొక్కారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణను కేంద్ర ప్రభుత్వం కుట్రలతో కుయుక్తులతో ఏమీ చేయలేదని, వేలంలో పాల్గొన్నా, గనులు ఎవరికి వచ్చినా ఈ తెలంగాణ గడ్డ కేసీఆర్ అడ్డా అని ఇక్కడ పార వేసి తవ్వితే పాతర పెడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో సెంట్రల్ సెంక్రటరీ కోటిరెడ్డి, బ్రాంచి కార్యదర్శి జె.వెంకటేశ్వర్లు, గౌస్‌మియా, సంజీవరావు, ఎస్‌వీఎస్ఎన్ రాజు, బొల, శంకర్‌రావు, ఆవుల శ్రీనివాస్, అజీజ్, రమేష్ బాబు, అశోక్, జాఫర్, శ్రీనివాసరెడ్డి, మధు, యాదగిరి, సాంబయ్య, కోటయ్య, సతీష్, పాలెపు సత్యనారాయణ, రవినాయక్, రాజయ్య, యకోంఖాన్, రామారావు, ప్రభాకర్, రాము, సత్యనారాయణ, గౌస్‌లు పాల్గొన్నారు.

## ప్రధాని మోదీ వైఖరికి సీపీఎం మోకాళ్లపై నిరసన



ఇల్లెందు, ప్రభాతవార్త : ఎనిమిదేళ్ల పాలనలో ఇచ్చిన హామీలు విస్మరించి ప్రవేటీకరణ, కార్పోరేటీకరణ చేస్తూ దేశాన్ని అంబానికి కట్టబెటుత్ను తీరుకు నిరసనగా సీపీఎం ఆధ్వర్యంలో మోకాళ్లపై నిల్చొని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీపీఎం మండల నాయకులు తాళ్లూరు కృష్ణ, ఆలేటి కిరణ్, మన్యం మోహన్‌రావులు మాట్లాడారు. సింగరేణి లాంటి సంస్థలను పూర్తిగా ప్రవేటీకరించడానికి పూనుకున్నారని విమర్శించారు. సింగరేణిలో మరోసారి బొగ్గుగనుల వేలానికి పూనుకోవడం హేయమైన చర్య అని అన్నారు. బయ్యారం ఉక్కు, గిరిజన, హార్టికల్చర్ యూనివర్సిటీలు, ఎన్‌టీపీసీ విద్యుత్ కేంద్రం, ఖాజీపేట రైల్వేకోచ్ ఫ్యాక్టరీ ఊసే లేదని విమర్శించారు.

# మండల బిజెపిలో ముసలం- ఆదిలోనే అంతర్మథనం

## నలుగురిలోనే చీలికలు

*దమ్మపేట రూరల్, ప్రభాతవార్త :*

ఆలులేదు, సూలు లేదు... కొడుకుపేరు సోమలింగం అన్నట్లుంది ఇక్కడ మండల బిజెపి పార్టీ నాయకుల పరిస్థితి. కేంద్రంలో ఉన్న నాయకులు తెలంగాణలో ఎలాగైనా పార్టీని బలోపేతం చేయాలని శతవిదాలుగా ప్రయత్నం చేస్తుంటే ,అప్పుడే బిజెపి అధికారంలోకి వచ్చినట్లు, ఇంతలోనే నేనంటే నేను అంటూ పదవులకోసం, ఆదిపత్యం కోసం మండలంలో ఉన్న అతికొద్ది మంది చోటా నాయకులు పోటీలు పడుతూ బిజెపి పార్టీని అబాసుపాలు చేస్తున్నారు. ఈవిషయంపై జిల్లా బిజెపి నాయకులు దృష్టి సారించి క్రమమబద్ధీకరణ చేయకపోతే తారాస్థాయికి చేరుకునే అవకాశాలు ఉన్నాయి. ఇదంతా ఒక వైపు ,మరొక వైపు ప్రజల ఆలోచనలను పరిగణనలోకి తీసుకుంటే ఇరు వర్గాల వారు కలిసిఉన్నా పెద్దగా పార్టీకి ఏవిధమైన ప్రయోజనం చేకూరేది లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఎందుకంటే నాయకులకు మండలంలో ఉన్న ఫాలోయింగ్ అటువంటిది. ఇప్పటివరకు చాపక్రింద నీరులా ఒకరంటే మరొకరికిభేదాభిప్రాయాలున్నా వాటిని కప్పిపుచ్చుకుంటూ , పెదవులపై చిరు దరహాసం నటిస్తూ ,ప్రక్కకు వెళ్ళాక బండబూతులు తిటున్టకునే వారు. వాటిని విన్న వారు ఇద్దరినీ అపహాస్యంగా ఊహించుకునేవారు. గత నాలుగురోజుల క్రితం జరిగిన ఘటనతో బాహాబాహీగా ఒకరిపై మరొకరు పబ్లిక్‌గా నే విమర్శించుకోవడంతో ఉన్న నలుగురు కాస్తా ఇద్దరు ఇద్దరుగా మారారు. అవగాహన లేని చోటాబోటా కార్యకర్తలు ఎటువైపు మ్రొగ్గుచూపాలో తెలవని పరిస్థితిలో ఉన్నారు. కొందరైతే ఒక రోజు ఇటువైపు, మరొక వైపు అటువైపు భజనలు చేస్తూ కాలం గడుపు





తున్నారు. ఇప్పటి వరకు మండలానికి అధ్యక్షులుగా దారా నాగేశ్వరరావు వ్యవహరించారు. ఇతను బలపరిచే నియోజకవర్గ బిజెపి నాయకులు అశ్వారావుపేటకు చెందిన డాక్టర్ భూక్యా ప్రసాద్ కాగా, కొత్తగా రెండవ వర్గం నుండి అంటే నియోజక వర్గ అసెంబ్లీ కన్వీనర్ గొట్టిపూళ్ళ దుర్గా శ్రీనివాసరావు బలపరిచే అశ్వారావుపేట నియోజకవర్గ బిజెపి నాయకులు అల్లిపల్లి గ్రామానికి చెందిన వాసం పోలయ్యను ప్రకటించారు. ఈ మేరకు కొంతమంది యువకులు, వివిద విభాగాల మోర్చా నాయకులతో కలిసి బిజెపి మండల పార్టీ అధ్యక్షునిగా దానా నాగేశ్వరరావుని తొలగించాలని మొమోరాండం జిల్లా అధ్యక్షులకు అందదించినట్లు తెలిసింది. ఆ తరువాత రోజు బిజెపి ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమాన్ని మండల అధ్యక్షుడు ఆద్వర్యంలో పట్టణంలో జరిపితే, గొట్టిపూళ్ళ ఆధ్వర్యంలో మందలపల్లిలో వాసం పోలయ్య ఆవిర్భావ జెండా ఎగురవేశారు. ఇలా అనేక సందర్భాల్లో పాము ముంగీస ఆటలాగా ఇక్కడి బిజెపి నాయకుల తీరు పలువురికి చర్చనీయాంశంగా మారింది. ఇంతకీ ఇరువర్గాలలో ఎవరికైనా స్థానిక సమస్యలు తీర్చేటంత శక్తి సామర్థ్యాలు ఉన్నాయా....? అని ఆలోచన చేస్తే ఏ ఒక్కరూ దేనికి పనికిరారరని ప్రజలు చర్చించుకుంటున్నారు.

అందుకు ఉదాహరణ ఇటీవల బిజెపి కార్యకర్త ఒకరు అక్రమ మార్గంలో తన ద్విచక్రవాహనం పై వచ్చి పట్టణానికి చెందిన ఓ జర్నలిస్టును, అతని కుమార్తెను డీ కొట్టి, వారిని ఆసుపత్రి పాలు చేశాడు. దీనికి పోలీస్ కేసు పెట్టిన జర్నలిస్టును సముదాయించి, డీకొట్టిన వ్యక్తి మా పార్టీకి చెందిన వాడేనంటూ వచ్చి ,కొందరి పెద్దల సమక్షంలో సెటిల్‌మెంట్ చేసుకొని ఎంతోగంత వైద్యఖర్చులు ఇప్పిస్తామని బిజెపి నాయకులు నమ్మబలికారు. ఇదిగో అదిగో అంటూ రెండు నెలలపాటు తాత్సారం చేసి ఇరువర్గాల బిజెపి నాయకులు ఒకరిపై మరొకరు నిందలు వేసుకుంటూ అసలు ఇవ్వాల్సిన బాదిత కుటుంభ సభ్యులకు వైద్యఖర్చులు ఇవ్వకుండానే సమాజాంలో చెలామణి అవుతున్నారు. ఇటువంటి గొప్ప మనస్థత్వాలు ఉన్న రాజకీయ నాయకులు రేపటి రోజున సమాజానికి మేలు ఏవిదంగా చేస్తారని, పోలీసులతో మాట్లాడే శక్తి సామర్థ్యాలు వీరిలో ఎవరికైనా ఉన్నాయా...? అంటూ ప్రజలు ఆలోచనలో పడ్డారు. మండలంలో బిజెపిని అబాసు పాలు చేయడంలో ఇరు వర్గాల నాయకులు తమశక్తి కొద్ది ప్రయత్నాలు చేస్తున్నారనడంలో ఎటువంటి సందేహం కనిపించడంలేదనేది అక్షరసత్యంగా గోచరిస్తుంది.

# టిఎస్‌పిఎస్‌సి లీకేజి దోషులను శిక్షించాలి

*దమ్మపేట రూరల్, ప్రభాతవార్త :*

వేలమంది నిరుద్యోగ యువత బలిదానాలతో తెచ్చుకున్న తెలంగాణ ప్రభుత్వంలో నిరుద్యోగులకు ఉద్యోగాలు కరువయ్యాయని, రాకరాక నోటిఫికేసన్ వచ్చిన టిఎస్‌పిఎస్‌సి ని అక్రమార్కులు కొందరు తమ రాజకీయ స్వలాభం కోసం లీకేజి చేసారని భద్రాద్రిజిల్లా వైయస్సాంటిపి అధ్యక్షులు ఆవేధన వ్యక్తం చేశారు. ఈ మేరకు శనివారం స్థానిక పట్టణ కేంద్రంలోని వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద నిరసన చేపట్టారు. టిసేవ్ కార్యక్రమం ద్వారా తమ పార్టీ అధ్యక్షురాలు వైయస్ షర్మిలమ్మ ఇచ్చిన పిలుపు మేరకు నిరుద్యోగుల సమస్యలపై పోరాట కార్యక్రమం చేస్తున్నట్లు తెలిపారు. దీనిలో భాగంగా ముందుగా దివంగత రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వీరభద్రం మాట్లాడుతూ ఈ



నెల 7వ తేదీనుండి 12 వతేదీ వరకు వివిద కార్యక్రమాలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. మొదటిరోజు మండల కేంద్రాలలో కాగడాల ప్రధర్శన, రెండవ రోజు మండల తహశీల్దార్ కార్యాలయాల ఎదుట నిరసన,వినతి పత్రం సమర్పణ,మూడవరోజు ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం, నాల్గవ రోజు టిసేవ్ లోగో ఆవిష్కరణ, ఐదవరోజు చివరి రోజున ఆయా జిల్లా కలక్టర్లకు వినతిపత్రాలను అందజేయాలని పార్టీ అధ్యక్షులు ఆదేశానుసారం చేయడం జరుగుతుందని తెలిపారు. నిరుద్యోగులను ప్రభుత్వం ఆదుకోవడంలో పూర్తిగా విఫలమైందని ఆరోపించారు.అంతేగాక విద్యార్థుల భవిష్యత్‌కు సంబందించి పదవతరగతి విద్యార్థుల ప్రశ్నా పత్రాలకు కూడా భద్రత కల్పించలేని గుడ్డి ప్రభుత్వం వెంటనే నైతికంగా సమాదానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఇలాగే రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే తెలంగాణ ప్రజలు చూస్తూ ఉండరని, త్వరలో జరిగే యుద్ధబేరిలో తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. కార్యక్రమంలో అశ్వారావుపేట మండల అధ్యక్షులు కొనకళ్ళ శ్రీనివాసరావు, కందుకూరిరాంబాబు,నియోజక వర్గ అధికార ప్రతినిది సోయం కృష్ణ,మాజీ యంపిటిసి గంటా వెంకటేశ్వరరావు,విద్యార్థి విభాగం నాయకులు ఇమ్రాన్,జె.వెంకటేశ్వర్లు,ఏసుపాదం,సూర్యకుమార్,కుక్కల కృష్ణవేణి,నరేష్,వెంకట్, ప్రదీప్,వాడే నర్సింహారావు,నారం శ్రీను,చాపా జోగారావు, సున్నం కృష్ణ,రమేష్,సుమన్ ఉన్నారు.

# గోపాలపురంలో రేషన్ షాపు ప్రారంభం

*కామేపల్లి, ఏప్రిల్ 8 ప్రభాతవార్త:*

కామేపల్లి పంచాయితీ పరిధిలోని గోపాలపురంలో నూతనంగా ఏర్పాటు చేసిన రేషన్ షాపును సర్పంచ్ అజ్మీర రాందాస్ నాయక్ శనివారం ప్రారంభించారు.ప్రభుత్వం గోపాలపురంకు నూతనంగా రేషన్ షాప్‌ను మంజూరు చేయడంతో గ్రామస్తులు, రేషన్ కార్డు దారులు, ప్రజా ప్రతినిధుల సమక్షంలో షాపును లాంఛనంగా ప్రారంభించారు.అనంతరం సర్పంచ్ రాందాస్ నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వం



గిరిజన గ్రామానికి నూతనంగా చౌక ధరల దుకాణాన్ని మంజూరు చేయటం అభినందనీయమన్నారు.ప్రజలు ఈ షాపును సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ప్రతి నెల చౌక ధర దుకాణానికి వెళ్ళి నిత్యావసర సరుకులను తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్ అజ్మీర జానకి, గ్రామ పెద్దలు అజ్మీర రాజునాయక్, దుగ్గి కృష్ణ, భూక్యా లాలునాయక్, భూక్యా సుమన్‌నాయక్, లావుడ్యా రమేష్, అజ్మీర మహేందర్,వంశీ, బందర్, హుస్సేన్, ఉపేందర్, శ్రీకాంత్, తాళ్లూరి జనార్ధన్,బావుసింగ్ తదితరులు పాల్గొన్నారు.




## పివైఎల్, పిఓడబ్ల్యూ ఆధ్వర్యంలో సంతకాల సేకరణ



*అశ్వారావుపేట రూరల్, ఏప్రిల్ 8 ప్రభాతవార్త:*

ప్రగతిశీల యువజన సంఘం, ప్రగతిశీల మహిళ సంఘాల ఆధ్వర్యంలో మండల పరిధిలోని గాండ్లగూడెం గ్రామంలో సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. రేషన్ దుకాణాల ద్వారా ప్రజలకు 12రకాల నిత్యావసర సరుకులు ఉచితంగా ఇవ్వాలని పివైఎల్, పిఓడబ్ల్యూలు డిమాండ్ చేస్తూ నిర్వహిస్తున్న కార్యక్రమంలో భాగంగా గ్రామంలో ఇంటింటికి తిరిగి శనివారం ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిత్యావసర సరుకుల ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా 10 కేజీల సన్న బియ్యం, వంట నూనె, కందిపప్పు, పెసర పప్పు, గోదుమపిండి, పంచదార, టిపొడి, ఉప్పు, కారం, పసుపు, చింతపండు, పల్లీలు, సబ్బులు తదితర వస్తువులు ఉచితంగా పంపిణీ చేయాలని అన్నారు. రేషన్ కార్డుల కోసం గత 4సంవత్సరాలుగా ఎదురు చూస్తున్నా కొత్త రేషన్ కార్డులు ఇవ్వకుండా కాలం వెళ్ళదీస్తున్నారని అన్నారు. బిఆర్ఎస్, బిజెపి ప్రభుత్వాలు నిత్యావసర వస్తువుల ధరలు రోజురోజుకీ పెంచుకుంటూ పోతూ సామాన్య ప్రజల నడ్డివిరుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వాసం బుచ్చిరాజు, ప్రజాపంథా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 5వ రోజుకు చేరిన ఎర్రగుంటపల్లి వాసుల దీక్ష

*అశ్వారావుపేట రూరల్, ఏప్రిల్ 8 ప్రభాతవార్త:*

మండల పరిధిలోని వినాయకపురం పంచాయతీ ఎర్రగుంటపల్లి పేద గిరిజనులు చేస్తున్న నిరసన దీక్ష శనివారం నాటికి 5వ రోజుకు చేరుకుంది. కాగా దీక్షా శిబిరాన్ని కాంగ్రెస్ నాయకులు మొగళ్ళపు చెన్నకేశవరావు ఆద్వర్యంలో పలువురు పరామర్శించి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా మొగళ్ళపు మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలైన ప్రజలు ఐదు రోజులుగా స్వంత ఇంటి స్థలాల కోసం చేస్తున్న సమ్మె న్యాయబద్ధమైనదని అన్నారు. ఈ విషయంపై ఎమ్మెల్యే పట్టించుకోకపోవడం బాదాకరమన్నారు. నిరుపేద కుటుంబాలకు న్యాయం జరిగే వరకూ కాంగ్రెస్ పార్టీ పోరాటం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బూసి పాండురంగ, బండారు మహేష్, సింహాచలం, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## 12 నుండి ముత్యాలమ్మ తిరునాళ్ళు

### తుమ్మల, మెచ్చాలను ఆహ్వానించిన కమిటీ



*దమ్మపేట, ఏప్రిల్ 8 ప్రభాతవార్త:*

మండల కేంద్రం దమ్మపేటలో గల శ్రీశ్రీశ్రీ ముత్యాలమ్మ అమ్మవారి 26వ వార్షికోత్సవానికి సంబంధించిన తిరునాళ్ళ మహోత్సవాలు ఈనెల 12వ తేదీ నుండి 16వ తేదీ వరకూ అంగరంగ వైభవంగా జరగనున్నాయి. ఈ మేరకు నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. కాగా శనివారం తిరునాళ్ళకు రావల్సిందిగా మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరావుకు, అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు, నియోజకవర్గ నాయకులు జారె ఆదినారాయణలను వారి వారి గృహాలకు వెళ్ళి ఆహ్వాన పత్రికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో యార్లగడ్డ బాబు, చిన్నశెట్టి సత్యనారాయణ, యుగంధర్, గోపి, పానుగంటి చిట్టిబాబు పాల్గొన్నారు.






# లౌకికవాదాన్ని అనుసరిస్తున్న తెరాస ప్రభుత్వం

## -రాజకీయాలకు అతీతంగా సంక్షేమ ఫలాలు -నిరుపేదలకు బాసటగా నిలుస్తున్న గౌసుద్దీన్





కారేపల్లి, ప్రభాతవార్త, ఏప్రియల్ 8

తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కెసిఆర్ పాలనలో అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా లౌకిక వాదాన్ని అనుసరిస్తూ ప్రభుత్వం పనిచేస్తుందని వైరా మాజీ శాసనసభ్యులు, బిఆర్ఎస్ నాయకులు బానోతు మదన్‌లాల్ అన్నారు. కారేపల్లిలో శనివారం వైరా మాజీ శాసనసభ్యులు మదన్‌లాల్ ఆదేశానుసారం జమా మసీదు అధ్యక్షులు ఎస్‌కె గౌసుద్దీన్ సహకారంతో 110 నిరుపేద ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫా పంపిణీ నిర్వహించారు. ఈ సందర్భంగా మదన్‌లాల్ మాట్లాడుతూ ముస్లింలు 40 రోజులు చేస్తున్న ప్రార్థనలు అమోఘమని, ఎంతో భక్తిశ్రద్ధలతో అల్లాను స్మరిస్తూ కులమతాలకు అతీతంగా అందరూ సుఖసంతోషాలతో ఉండాలని ప్రార్థిస్తారన్నారు. ఎస్‌కె గౌసుద్దీన్ పేద ప్రజల కోసం పడే తపన ఏదో సేవ చేయాలనే అంకితభావం ఉండటం సంతోషకరంగా ఉందన్నారు. అన్ని వర్గాల సంక్షేమాన్ని ఆశించి ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ప్రజల సంరక్షణ బాధ్యతను బిఆర్ఎస్‌పార్టీ చేపట్టిందన్నారు. టిఆర్ఎస్ పార్టీని బిఆర్ఎస్‌గా రూపాంతరం చెంది దేశంలో అన్ని రాష్ట్రాలకు సంక్షేమ పథకాలు అందించాలనే తపనతో కెసిఆర్ పనిచేస్తున్నారన్నారు. గతంలో నియోజకవర్గ అభివృద్ధి కోసం తన వంతు సహాయ సహకారాలు అందజేసానని, పదవిలో ఉన్నా లేకపోయినా ప్రజా క్షేత్రంలోనే పనిచేస్తున్నట్లు చెప్పారు. అందరూ కలిసి మెలిసి ముందుకు సాగుతూ జీవన విధానంలో కుల మతాలకు తావులేదని పోతున్న క్రమంలో నేడు కొన్ని శక్తులు కులాలను అడ్డుపెట్టుకుని ప్రయోజనం పొందాలని ఆశిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి వాంకుడోతు జగన్నాయక్, మాజీ జడ్పిటిసి ఉన్నం వీరేందర్, రైతుబంధు మండల మాజీ కన్వీనర్ అనుముకొండ రమేష్, జడల వెంకటేశ్వర్లు, జవ్వాజి శ్రీనివాసరావు, డొంకెన రవీందర్, అబ్దుల్ మీయా, సాదిక్ అలీ, యాకూబ్‌పాషా, బట్టు సుజాత, గంగరబోయిన సత్యం, లాకావత్‌రాము, మురళి తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ నేతను పరామర్శించిన మాజీ ఎంఎల్ఏ



కారేపల్లి, ప్రభాతవార్త, ఏప్రియల్ 8

బిఆర్ఎస్ సీనియర్ నేత కారేపల్లికి చెందిన కొనకండ్ల సత్యనారాయణను శనివారం వైరా మాజీ శాసనసభ్యులు బానోతు మదన్‌లాల్ పరామర్శించారు ఇటీవల అనారోగ్యానికి గురికావడంతో ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకుని భరోసా కల్పించారు. అనంతరం చర్లపల్లిలో పర్యటించి స్థానిక ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వెంటనే స్పందించిన ఆయన ఫోన్ ద్వారా అధికారులతో మాట్లాడి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని సూచించారు ఈ కార్యక్రమంలో జడ్పిటిసి వాంకుడోతు జగన్నాయక్, మాజీ జడ్పిటిసి ఉన్నం వీరేందర్, జవ్వాజి శ్రీనివాసరావు, లాకావత్‌రాము, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మోడీ గో బ్యాక్ అంటూ సిపిఎం నిరసన

## సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఎప్పుడిస్తారు



వైరా, ఏప్రిల్08, ప్రభాతవార్త:

నరేంద్ర మోడీ నిరుద్యోగులకు హామీ ఇచ్చిన సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఎప్పుడు ఇస్తారని సిపిఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు తాళ్ళపల్లి కృష్ణ ప్రశ్నించారు. శనివారం ప్రధాని నరేంద్రమోడీ తెలంగాణ రాష్ట్ర పర్యటన నిరసిస్తూ సిపిఐ(ఎం) పార్టీ ఆధ్వర్యంలో మోడీ గో బ్యాక్ అంటూ నినాదిస్తూనత వైరా రింగు రోడ్డు సెంటర్ నందు నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు తాళ్ళపల్లి కృష్ణ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర విభజన సందర్భంగా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఇచ్చిన విభజన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు సమయంలో బయ్యారంలో ఉక్కు ఫ్యాక్టరీ, ఖమ్మం జిల్లాలో గిరిజన యూనివర్సిటీ, హార్టికల్చర్ యూనివర్సిటీ, కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, సింగరేణి సంస్థకు బొగ్గు గనులను కేటాయిసాత్మని ఇచ్చిన తదితర హామీలను వెంటనే అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) వైరా పట్టణ కార్యదర్శి సుంకర సుధాకర్, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు చింతనిప్పు చలపతిరావు, పట్టణ కమిటీ సభ్యులు గుడిమెట్ల రజిత, పైడిపల్లి సాంబశివరావు, కొంగర సుధాకర్, గుడిమెట్ల మోహన్‌రావు, నాయకులు ఒర్సు సీతారాములు, యనమద్ది రామకృష్ణ, మోటపోతుల చిన్నా, గండు శివాజీ, హరిచంద్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐను సన్మానించిన ఆలయకమిటి



కారేపల్లి, ప్రభాతవార్త, ఏప్రియల్ 8

మండల పరిధిలోని పేరుపల్లిలో ప్రారంభమైన గురవమ్మ తల్లి జాతరకు శనివారం అమ్మవారి కల్యాణం ఘనంగా నిర్వహించారు. కారేపల్లి ఎస్ఐ రామారావు ఆలయాన్ని సందర్శించి ఆలయ పూజారి నాగారావు సర్వయ్య, గ్రామపెద్దలు ఎస్ఐకు ఆలయ మర్యాదలతో శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గ్రామస్తుల సహకారంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఆలయ నిర్వహణ కమిటీ అధ్యక్షులు పుట్టా నాగేశ్వరరావు మాట్లాడుతూ జాతరకు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మౌలిక సదుపాయాలు కల్పించామన్నారు కళ్యాణం జరిగిన తరువాత ఉత్సవ విగ్రహాలను పురవీధుల్లో ఊరేగించారు ఈ కార్యక్రమంలో వైస్ఎంపిపి రావూరి శ్రీనివాసరావు, సర్పంచ్ అజ్మీర నాగేశ్వరరావు, ఉప సర్పంచ్ బుడిగె ప్రభాకర్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# లయన్స్ కంటి హాస్పిటల్ నందు ప్యాకో మిషన్ ప్రారంభం





వైరా, ఏప్రిల్08, ప్రభాతవార్త:

లయన్స్ ఐ హాస్పిటల్ చైర్మన్ లయన్ పిడిజి డాక్టర్ కాపా మురళీకృష్ణ, కాపా చంద్రకళ ఆధ్వర్యంలో నూతన టెక్నాలజీలో లేజర్ ప్యాకో మిషన్‌ని కంటి హాస్పిటల్ నందు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇప్పుడు వైరా లయన్స్ కంటి హాస్పిటల్ నందు అతి తక్కువ ఖర్చుతో సామాన్యులకు కూడా అందుబాటులో ఉండేవిధంగా ప్యాకో మిషన్‌ని ప్రారంభించామని, దీని ద్వారా ఆపరేషన్ చేయించుకున్న వారు ఇంతక ముందులా చాలా రోజుల సమయం కాకఉండా ఈ ఆపరేషన్ ద్వారా అతి తక్కువ సమయంలో రికవరీ అవుతారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వుంద్రు శ్యామ్‌బాబు, డాక్టర్ శ్రీధర్‌గౌడ్, డాక్టర్ సిద్దార్థ్, డాక్టర్ రవిచంద్ర, కాపా గోపాలరావు, లగడపాటి ప్రభాకర్‌రావు, వనమా విశ్వేశ్వరరావు, డాక్టర్ కోటయ్య, డాక్టర్ భాస్కర్‌రావు, పారుపల్లి కృష్ణారావు, నూకల వాసు, నూకల ప్రసాద్, చింతోజు నాగేశ్వరరావు, రాయపూడి వెంకటేష్, తోటకూర శ్రీకాంత్, వుంద్రు వరలక్ష్మి, పెరుమాళ్ళ కృష్ణమూర్తి, మాదినేని సునీత, మిట్టపల్లి నాగి, మిట్టపల్లి సత్యంబాబు, బుచ్చిరామారావు, చెరుకూరి శ్రీను, వుయ్యూరి రామకృష్ణ, మచ్చా రామారావు, యలమద్ది శ్రీను, హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి బియ్యం వితరణ



కారేపల్లి, ప్రభాతవార్త, ఏప్రియల్ 8

సింగరేణి మండలం శాంతినగర్‌కు చెందిన ఉండం రాకేష్ ఇటీవల అనారోగ్యానికి గురై మృతి చెందగా బాధిత కుటుంబానికి వైరా శాసనసభ్యులు లావుడ్యా రాములునాయక్ కుమారుడు జీవన్‌లాల్ ఆదేశాల మేరకు బియ్యం వితరణగా అందజేసారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్‌నాయకులు అజ్మీర వీరన్న, వాంకుడోతు నరేష్, నరసింహారావు, సాయితేజ తదితరులు పాల్గొన్నారు.

# భరత్ ఆధ్వర్యంలో డిసిసిబి చైర్మన్ కూరాకులకు సన్మానం



వైరా, ఏప్రిల్08, ప్రభాతవార్త:

ఖమ్మం డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణంని మర్యాదపూర్వకంగా కలిసిని వైరా మండల బిఆర్ఎస్ యూత్ అధ్యక్షులు జవ్వాజి నాగరాజు, వైరా యూత్ నాయకులు నల్లగొర్ల భరత్ ఈ సందర్భంగా కూరాకుల నాగభూషణంకు శాలువా కప్పి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో వైరా మున్సిపాలిటీ 17వ వార్డు కౌన్సిలర్ తడికమళ్ళ నాగేశ్వరరావు, రాచబంటి విశ్వనాథ్, రాచమంటి కృష్ణ, తెల్లబోయిన పుల్లయ్య, ఉగ్గం కృష్ణయ్య, రాచబంటి భత్రియన్న, గోరంట్ల పిచ్చారావు,

# ఫామాయిల్ పంటల సాగుపై ప్రభుత్వం ప్రోత్సాహం

**- ఫ్యాక్టరీకి ఫ్రూట్ వచ్చిన మూడవ రోజునే రైతు ఖాతాలో జమ-ఎకరానికి రూ. 24 వేలు ప్రభుత్వం సాయం - మేనేజర్ కళ్యాణ్**





సత్తుపల్లి,ఏప్రిల్ 08, ప్రభాతవార్త: అధిక దిగుబడులతో పాటు లాభాల తెచ్చి పెడుతున్న పామాయిల్ పంటల సాగుపై రైతులు ఆసక్తి చూపుతున్నారు. ఈ పంటకు ఇతర పంటలలాగా తెగుళ్లుగానీ, దొంగల బెడద కానీ, ప్రకృతి వైఫర్యితాల వల్ల నష్టం లేకపోవడంతో రైతులు ధైర్యంగా ఈ పంటలపై దృష్టి సారించారు. ఈ పంటలు సాగు చేయడానికి రైతులు ముందుకు రావడంతో ప్రభుత్వం సైతం ఎకరాకు రూ. 24 వేల పెట్టుబడి సాయం చేస్తుందనిఅప్పారావుపేట పామాయిల్ ఫ్యాక్టరీ మేనేజర్ గార్లపాటి కళ్యాణ్ చెప్పారు. మూడేళ్లకు చేతికొచ్చే ఫామాయిల్ మొక్కలను ప్రభుత్వం రూ.20 చొప్పున సబ్సిడీపై అందిస్తుందని, ఇవి గాక మూడేళ్లపాటు రైతుకు ఎకరాకు ఏడాదికి రూ.8 వేల చొప్పున (ఎరువులు, పురుగుమందులు) ప్రభుత్వం సహాయం అందిస్తుందని మేనేజర్ కళ్యాణ్ ప్రభాతవార్తకు చెప్పారు. ఫామాయిల్ దిగుబడి వచ్చేంతవరకు మూడేళ్లపాటు అంతర్‌పంటలు మొక్కజొన్న, అరటి, శనగ, పుచ్చ తదితర పంటలు సాగు చేసుకోవచ్చని ఆయన అన్నారు.

**ఎకరాకు 10 టన్నులపైగా దిగుబడి - టన్నుకు రూ.13,943 లు :**

ప్రతి ఎకరాకు 10 టన్నులు తగ్గకుండా గెలల దిగుబడి వస్తుందని, రైతులు శ్రద్దగా సాగు చేస్తే ఎక్కువ దిగుబడులు వచ్చే అవకాశం ఉందని, ప్రస్తుతం టన్ను ధర రూ. 13943 లు ఉం దని కళ్యాణ్ చెప్పారు. రైతు నుండి ఫ్యాక్టరీకి గెలలు చేరిన మూడవ రోజునే నేరుగా రైతు ఖాతాలో డబ్బులు జమ చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. ఖమ్మం జిల్లాలోని సత్తుపల్లి, పెనుబల్లి, వేంసూరు, కల్లూరు, తల్లాడ, మధిర, ఎర్రుపాలెం, కొణిజర్ల, తిరుమలాయపాలెం, సుజాతనగర్ తదితర మండలాల నుంచి 7 వేల ఎకరాల విస్తీర్ణంలో 1000 మందికి పైగా రైతుల సాగు చేసిన ఈ పంట నుంచి ఆయిల్ ఇయర్ అయిన నవంబర్ నుండి అక్టోబర్ వరకు ప్రతి ఏడాది 60 నుండి 70 వేల టన్నుల గెలలు ఈ ఫ్యాక్టరీకి వస్తున్నాయని మేనేజర్ కళ్యాణ్ చెప్పారు.

ఫ్యాక్టరీకి గెలలు తెచ్చే రైతు లకు రవాణా చార్జీలు కూడా ఇవ్వను న్నామని, 15 కి.మీటర్ల దూరం వరకు టన్నుకు రూ. 370 లు చొప్పున 30 కి. మీటర్ల లోపు టన్నుకు రూ. 460 లు, 50 కి. మీటర్ల లోపు టన్నుకు రూ. 600 చొప్పున, 150. కిలోమీటర్ల దూరం అయితే టన్నుకు రూ. 1000ల చొప్పున నేరుగా రవాణా చార్జీలు రైతుల ఖాతాలో జమ చేయడంజరుగుతుందని కళ్యాణ్ చెప్పరు.

**ఫ్యాక్టరీ సామర్థ్యం గంటకు 60 టన్నులు !**

అప్పారావుపేట గ్రామ సమీపంలో దాదాపు 50 ఎకరాల విస్తీర్ణంలో అధునాతన టెక్నాలజీతో నిర్మించిన ఫామాయిల్ ఫ్యాక్టరీలో గంటకు 60 టన్నుల నుంచి రోజుకు 1200 టన్నుల సామర్థ్యంతో ఫ్యాక్టరీ పని చేస్తుందని మేనేజర్ కళ్యాణ్ చెప్పారు.

ఖమ్మం జిల్లాలో సుమారు 1000 మంది, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుంచి సుమారు 5 వేల మంది రైతులు, సాగు చేసిన పామాయిల్ తోటల నుంచి గెలలుఆయిల్ ఇయర్ అయన నవంబర్ టు అక్టోబర్ ప్రతి ఏడాది 2 లక్షల 70 వేల టన్నులు ఫ్యాక్టరీకి వస్తుందని ఆయన చెప్పారు. రాష్ట్ర ఆయిల్ ఫెడ్ సంస్థ ప్రభుత్వం ప్రోత్సా హంతో ఖమ్మంజిల్లాలో 10 వేల ఎకరాలు, కొత్తగూడెం జిల్లాలో 15 ఎకరాల చొప్పున కొత్తగా రైతులు ఈ పంట సాగు చేస్తున్నారని మేనేజర్ కళ్యాణ్ చెప్పారు.

# సత్తుపల్లి నుండి భారీగా కార్లలో తరలి వెళ్లిన బీఆర్ఎస్ నాయకులు

## ఎమ్మెల్యే ఆధ్వర్యంలో సత్తుపల్లి టూ కొత్తగూడెం కార్ల ర్యాలీ





సత్తుపల్లి,ఏప్రిల్ 08, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో లాభాల బాటలో నడుస్తున్న సింగరేణి గనులను ప్రధాని నరేంద్రమోడీ ప్రైవేటీకరణ చేయాలనే నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ఆధ్వర్యంలో శనివారం వందలాది కార్లలో బీఆర్ఎస్ నేతలు కొత్తగూడెం భారీ ర్యాలీగా తరలి వెళ్లారు. బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, ఐటి పురపాలకశాఖ మంత్రి కేటీఆర్ ఆదేశాల మేరకు తెలంగాణలోని బొగ్గు గనుల ఏరియాలలోని నిరసన ప్రదర్శనలు చేయాలని పిలుపునివ్వడం జరిగింది. మంత్రి కేటీఆర్ పిలుపు మేరకు జిల్లా కేంద్రమైన కొత్తగూడెం లోని రైటర్ బస్తీ వద్ద ఏర్పాటు చేసిన ఈ మహాధర్నా కార్యక్రమానికి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ఆధ్వర్యంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమా మహేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, ఆత్మ చైర్మన్ వనమా వాసు, ఎంపిపి దొడ్డా హైమావతి శంకర్‌రావులు భారీ ర్యాలీగా బయలుదేరి వెళ్లారు. స్వతంత్రం ఏర్పడిన తరువాత తెలంగాణ రాష్ట్రంలో సింగరేణిలో పనిచేస్తున్న కార్మికులకు, ఉద్యోగులకు వాటిలో వచ్చే లాభాలను ఏ ప్రభుత్వాలు ఇచ్చిన దాఖలాల్లేవని తెలంగాణ వచ్చిన తరువాత సిఎం కేసీఆర్ ఆధ్వర్యంలో లాభాల బాటలో సింగరేణిని నడిపిస్తూ వాటిలో వచ్చిన లాభాలలో కార్మికులు, ఉద్యోగులకు 50 శాతం ఇస్తూ లాభాల బాటలో నడిపిస్తున్న గనులను ప్రధాని మోడీ ప్రైవేటీకరణ చేయడాన్ని తీవ్ర స్థాయిలో వ్యతిరేకిస్తున్నామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే సండ్ర అన్నారు. ఈ ర్యాలీలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్ష,, కార్యదర్శులు ఎస్‌కె. రఫి, మల్లూరు అంకం రాజు, మండల యూత్ అధ్యక్షులు వల్లభనేని పవణ్, సొసైటి అధ్యక్షులు చల్లగుళ్ల కృష్ణయ్య, తుమ్మూరు శ్రీరాంప్రసాద్, మందపాటి వెంకటరెడ్డి, చిలుకుర్తి కృష్ణమూర్తి, సర్పంచ్‌లు మందపాటి శ్రీనివాసరెడ్డి, పాకాలపాటి శ్రీనివారావు, దుగ్గిరాల వాణి రవి, తుమ్మూరు సరస్వతి దామోదర్‌రెడ్డి, ఉప సర్పంచ్ కాలినేని వెంకటేశ్వరరావు, బీఆర్ఎస్ నాయకులు బండి శ్రీనివాసరెడ్డి, పాలకుర్తి రాజు, పార్టీ నాయకులు, కౌన్సి లర్‌లు మట్టా ప్రసాద్, గ్రాండ్ మౌలాలీ, షేక్. చాంద్‌పాషా, కార్యకర్తలు, ప్రముఖులు ఉన్నారు.

# మహాధర్నాకు సండ్ర ఆధ్వర్యంలో 30 కార్లతో భారీ ర్యాలీ

## సింగరేణిను కాపాడకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది..



కల్లూరు, ఏప్రిల్ 08, ప్రభాతవార్త భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని రైటర్ బస్తీ నందుగల బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం వద్ద, రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షులు, ఐటి పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ ఆదేశాల మేరకు జరుగు సింగరేణి మహాధర్నాకు, శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య ఆధ్వర్యంలో కల్లూరు నుంచి 30 కార్లతో ర్యాలీగా బయల్దేరి కొత్తగూడెం వెళ్ళారు. ర్యాలీను బీఆర్ఎస్ మండల నాయకులు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపిపి బీరవల్లి రఘు, జట్పీటిసి కట్టా అజయ్‌కుమార్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు పాలెపు రామారావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న బొగ్గు గనులను నిర్వీర్యం చేసేందుకు కేంద్రంలోని బిజేపి ప్రభుత్వం చేస్తున్న దుశర్చర్యలను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ బోబోలు లక్ష్మణరావు, బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షులు పెడకంటి రామకృష్ణ, మండల సెక్రటరి కొరకొప్పు ప్రసాద్, సర్పంచ్‌లు సింగిశాల పద్మ ప్రసాద్, ఎంపిటిసిలు, నాయకులు రావి సూర్యనారాయణ, నందిగాం ప్రసాద్, గంగవరపు అంకిరెడ్డి, అనూష వెంకటరెడ్డి, కళ్యాణపు కొండలరావు, మందపాటి మాధవరెడ్డి, జినుగు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.




## ముగిసిన అంకమ్మతల్లి జాతర మహోత్సవాలు



సత్తుపల్లి,ఏప్రిల్ 08, ప్రభాతవార్త: సత్తుపల్లి మండలంలోని బేతుపల్లి, సధాశివునిపాలెం గ్రామాలలో వేంచేసి ఉన్న శ్రీ శ్రీ అంకమ్మతల్లి జాతర మహోత్స వాలు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా నిర్వహించారు. ఐదు రోజుల పాటు అంగరంగ వైభవంగా జరిగిన ఈ జాతర మహోత్స వాలలో ఆయా ఆలయ కమిటీల ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేయగా, ఆ చుట్టు పక్కల గ్రామాలోని భక్తులు పెద్ద ఎత్తున హాజరై అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. శనివారంతో ముగిసిన ఈ జాతర మహత్స వ కార్యమ్రానికి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పై ఆలయాలకు రావడంతో ఆలయ కమిటీ సభ్యులు మరియు గ్రామ పెద్దలు, సర్పంచ్‌లు పాకాపపాటి శ్రీనివాసరావు, తుమ్మూరు సరస్వతి దామోదర్‌రెడ్డి, ఉప సర్పంచ్ కాలినేని వెంకటేశ్వరరావులు వారికి ఘన స్వాగతం పలికి శాలువాలతో వారిని సత్కరించారు. ఈ సందర్భంగా వారు నియోకవర్గంలోని ప్రజలందరినీ అమ్మవారు చల్లగా చూడాలని, రైతులు పాడి పంటలతో, సుఖ శాంతులతో వర్ధిలాల్లలని వారు మొక్కుకున్నారు. వారి వెంట ఆత్మ చైర్మన్ వనమా వాసు, ఎంపీపీ దొడ్డా శంకర్‌రావు, మాజీ ఆత్మ చైర్మన్ హరికృష్ణారెడ్డి, మండల యూత్ అధ్యక్షులు వల్లభనేని పవణ్‌లు ఉన్నారు.

## జేవీఆర్, కిష్టారం ఓసీలలో ఏఐటియుసీ నేతల నిరసన

## నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపిన కార్మికులు





సత్తుపల్లి,ఏప్రిల్ 08, ప్రభాతవార్త: సత్తుపల్లి జలగం వెంగళరావు ఓపెన్ కాస్టు మరియు కిష్టారం ఓపెన్ కాస్టులో కేంద్ర ప్రభుత్వం ప్రైవేటీకరణ చేయాలనే ఆలోచనను విరమించుకోవాలని ఏఐటియూసీ ఆధ్వర్యంలో పై ఓసీలలో శనివారం నల్ల బ్యాడ్జీలు ధరించి కార్మికులు నిరసన తెలిపారు. తెలంగాణలో లాభాల బాటలో నడుస్తున్న సింగరేణి గనులు ప్రైవేటీకరణ చేసి లాభాలలో నడిచే గనులను నీర్వర్యం చేయాలని చూడటాన్ని నిరశిస్తూ జేవీఆర్ ఓసీ ఏఐటియూసి ఫిట్ సెక్రటరీ ధార భీమయ్య, కిష్టారం ఫిట్ సెక్రటరీ కిషోర్, బ్రాంచ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ భరణిలు నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న బొగ్గు గనులు సింగరేణిలో కేటాయించాలని, 11వేజ్ బోర్డును కేంద్ర ప్రభుత్వం వెంటనే ఆమోద ముద్ర వేయాలని, 44 కార్మిక చట్టాలను 4 లేబర్ చట్టాలుగా మార్చడానికి చేస్తున్న కుట్రలను వెంటనే ఉప సంహరించుకోవాలని జేవీఆర్ ఓసీ మేనేజర్ జి. శ్రీనివాసరావు, కిష్టారం ఓసీ మేనేజర్ ముక్కపాటి వెంకటేశ్వరరావులకు వినతిపత్రాన్ని అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మైన్ ఆర్గనైజర్ అల్లి శ్రీనివాసరావు, వెల్డన్ నారాయణస్వామి, కె.కొమరయ్య, స్టాఫ్ ఆర్గనైజర్ మోహన్, మురళీ, సుధాకర్, నర్సిం హారావు, కె.వెంకటేశ్వర్లు, ఎన్. వెంకటేశ్వర్లు, వీరభద్రు, మధు, రమాచంద్ర, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ముచ్చర్లలో రన్‌ఫర్ జీసస్ కార్యక్రమం

కామేపల్లి, ఏప్రిల్ 8 ప్రభాతవార్త: ముచ్చర్ల గ్రామ సర్పంచ్ జాటోత్ జాయ్ లూసీ ఆధ్వర్యంలో షాలోమ్ చర్చిలో రన్ ఫర్ జీసస్ కార్యక్రమంను శనివారం నిర్వహించారు. తొలుత చర్చిలో ప్రత్యేకప్రార్ధన నిర్వహించారు. రన్‌ఫర్ జీసస్ కార్యక్రమం విశిష్టతను సర్పంచ్ లూసీ వివరించారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు, క్రైస్తవ సోదరులు పాల్గొన్నారు. అనంతరం పాస్టర్లకు భోజనాలను ఏర్పాటు చేశారు.

# ఆత్మీయ సమ్మేళనం ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే కందాళ



నేలకొండపల్లి, ఏప్రిల్ 8 (ప్రభాతవార్త): ఈ నెల 9వ తేదీ ఉదయం 10గంటలకు నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ నందు మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో జరుగనున్న మండల బిఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనం ఏర్పాట్ల తీరును శనివారం పాలేరు శాసనసభ్యుడు కందాళ ఉపేందరరెడ్డి పరిశీలించారు. వ్యవసాయ మార్కెట్ యార్డు నందు జరుగుతున్న ఏర్పాట్ల వివరాలను ఆయన అడిగి తెలుసుకోవడమే కాక ప్రత్యక్షంగా పరిశీలించారు. మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన సభా ప్రాంగణం ఏర్పాట్లను, బిఆర్ఎస్ శ్రేణులు సమావేశంలో కూర్చునేందుకు చేసిన ఏర్పాట్లు, భోజనశాల ఏర్పాట్ల తీరును ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన పలు సూచనలు చేసారు. అనంతరం, భర్త వియోగంకు గురైన నేలకొండపల్లి గ్రామ పంచాయతీ వార్డు మెంబర్ మెంబర్ దేవరకొండ కృష్ణవేణిని పాలేరు శాసనసభ్యుడు కందాళ ఉపేందరరెడ్డి పరామర్శిం చారు. బాధితురాలు కృష్ణవేణికి రూ.10వేలు ఆర్థిక సహాయంను ఆయన అందచేసారు. అలాగే, ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన నేలకొండపల్లి గ్రామస్తుడు బండి కోటయ్య మృతిని పురస్కరించుకుని మృతుడి కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించారు. బాధిత కుటుంబ సభ్యులకు ఆయన రూ.10వేలు ఆర్థిక సహాయంను అందచేసారు. అనంతరం, రాజేశ్వరపురం గ్రామం నందు నూతనంగా నిర్మించిన ముస్లిమ్ కమ్యూనిటీ హాల్‌ను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, మండల కార్యదర్శి వెన్నబోయిన శ్రీను, పైనంపల్లి, నేలకొండపల్లి, నాచేపల్లి పిఏసిఎస్‌ల చైర్మన్‌లు డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, కోటి సైదారెడ్డి, తన్నీరు సత్యనారాయణ, స్థానిక పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షుడు వంగవేటి నాగేశ్వరరావు, కార్యదర్శి గొలుసు రవి, మండల పరిషత్ కోఆప్షన్ మెంబర్ ఎండి వాజిద్, మండల బిఆర్ఎస్ నాయకులు వజ్జా శ్రీనివాసరావు, మరికంటి రేణుబాబు, నంబూరి సత్యనారాయణ, అనగాని నర్సింహారావు, కొండా కనకప్రసాదు, సామాల కోటేశ్వరరావు, ఎండి జమాల్, పగిడికత్తుల రాంబాబు, కందరబోయిన భానుప్రసాదు, మాదాసు ఆదాం తదితరులు

# బీఆర్ఎస్ పొత్తుతో పాలేరులో ఎర్రజెండా ఎగరడం ఖాయం: తమ్మినేని

## మునుగోడు గెలుపుతో వామపక్షాలపై నమ్మకం పెంచుకున్న సీఎం కేసీఆర్

తిరుమలాయపాలెం, (ప్రభాతవార్త): తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ వామపక్షాల పొత్తుతో 2024 అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడుతుందని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. శనివారం మండల పరిధిలోని పిండిప్రోలు హైదర్ సాయిపేట, దమ్మాయిగూడెం గ్రామాల్లో బాధిత కుటుంబాలను పరామర్శించారు. దమ్మాయిగూడెంలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ.. దేశంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం తెలంగాణపై కక్ష కట్టిందని, తెలంగాణాకి రావాల్సిన నిధులు ఇవ్వకుండా ఈడీ కేసులతో ఇబ్బందులకు గురిచేస్తుందన్నారు. బీజేపీ ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు బీజేపీ వ్యతిరేక శక్తులని ఏకం చేస్తామని, తెలంగాణ రాష్ట్రంలో వామపక్షాల పొత్తుతో 2024 అసెంబ్లీ ఎలక్షన్‌లో బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడుతుందన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ వామపక్షాలకు రాష్ట్రంలో సముచిత స్థానం కల్పిస్తున్నారని, పాలేరులో



బీఆర్ఎస్ మద్దతుతో సీపీఎం జెండా ఎగరటం ఖాయమని, ఇప్పటి నుంచే వచ్చే ఎన్నికలకు కార్యకర్తలు సిద్ధం కావాలని ఆయన తెలిపారు. అదేవిధంగా జనచైతన్య యాత్రలో సంఘీభావం తెలిపిన పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి మధ్రిచెట్టు రోజు కమ్యూనిస్టులకు ఓట్లువేసే రోజులు పోయాయని వ్యాఖ్యలు చేయడంపై విలేకరులు తమ్మినేనిని ప్రశ్నించగా.. చెప్పుడు మాటలు విని కందాళ ఉపేందర్‌రెడ్డి ఇలాంటి వ్యాఖ్యల చేశారన్నారు. ఇటీవల అకాల వర్షాలకు నష్టపోయిన మొక్కజొన్న రైతులకు కమ్యూనిస్టులు చెప్పిన తర్వాతనే 10వేల రూపాయలు నష్టపరిహారం సీఎం కేసీఆర్ ప్రకటించారని వివరించారు. పాలేరులో గెలుపే లక్ష్యంగా జోన్లవారీగా కమిటీలు వేయడం, ఇతర పార్టీ నాయకులు సమాలోచనలు పద్దారు. బీఆర్ఎస్ పార్టీతో విడిపోయిన మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి 2014 ఎన్నికల్లో సీపీఎం భాగంగా గెలుపొందిన విషయం మర్చిపోవద్దని సూచించారు. ఈ పర్యటనలో ఆరు గ్రామాల నుండి సుమారు 50 కుటుంబాలు తమ్మినేని సమక్షంలో సీపీఎం పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పాలేరు నియోజకవర్గ ఇంఛార్జి బండి రమేష్, మండల కార్యదర్శి కొమ్ము శ్రీను, జిల్లా కార్యవర్గ సభ్యులు అంగిరేకుల నర్సయ్య, సీఐటీయూ మండల కార్యదర్శి వషపొంగు వీరన్న, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి షేక్. బషీరుద్దీన్, హనుమాన్‌రెడ్డి, సతీష్‌రాజ్, పిండిప్రోలు గ్రామశాఖ కార్యదర్శి ఉపేందర్, మండల పార్టీ నాయకులు వెంకటరావు, సొసైటీ డైరెక్టర్ వెంకటేశ్వర్లు, మహేందర్, రవి, సురేష్, ప్రసాద్, నిర్మల్‌రావు, గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా కార్యదర్శి డాక్టర్ కృష్ణ, శంకర్, స్వామి, మంగపతి, ఉపేందర్‌రెడ్డి, వెంకటరామిరెడ్డి, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# అదుపు తప్పి ట్రాక్టర్ బోల్తా -పదిమందికి తీవ్ర గాయాలు

ఆళ్లపల్లి ప్రభాతవార్త: కొద్ది నిమిషాలలో ఇంటికి చేరుకునే సమయంలో ఊరికి దగ్గరలో ట్రాక్టర్ అదుపుతప్పి పల్టీకొట్టడంతో ట్రాక్టర్‌లో ఉన్న పదిమంది కూలీలకు తీవ్ర గాయాలు అయ్యాయి. వివరాల్లోకి వెళ్తే మండల కేంద్రంలో శనివారం ఇప్పనపల్లి గ్రామానికి చెందిన కూలీలు ప్రతిరోజు ట్రాక్టర్‌లో ఆళ్లపల్లి గ్రామంలో ఉన్న వివిధ పనులకు వెళుతూ ఉంటారు రోజువారీగా శనివారం కూడా





ట్రాక్టర్‌లో పదిమంది కూలీలు ఆళ్లపల్లి గ్రామంలో మొక్కజొన్న చేను పనులు ముగించుకొని తిరిగి అదే ట్రాక్టర్‌లో తిరిగి వస్తున్న సమయంలో ఇప్పనపల్లి ఊరు దగ్గరలో అదుపుతప్పి బోల్తాపడటంతో అందులో ఉన్న పదిమంది కూలీలు పాయ మానస, గొగ్గెల సమ్మక్క, గొగ్గెల పార్వతి, గొగ్గెల బోడయ్య, జోగలక్ష్మి, ఈసం నాగమణి, పూణెం భూలక్ష్మి, పూణే బాబు వీరికి తీవ్ర గాయాలు అవ్వడంతో 108 సహాయంతో తక్షణమే ఆళ్లపల్లి ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా ప్రభుత్వ వైద్యశాలలో ప్రభుత్వ వైద్య అధికారులు అందుబాటులో 108లో పనిచేసే వారు స్థానిక ఎమ్ఎన్ఓ ప్రస్తుత చికిత్స చేసి మెరుగైన వైద్యం కోసం కొత్తగూడెం ప్రభుత్వ వైద్యశాలకు తరలించి, శతగ్రాతులకు చికిత్స చేస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రభుత్వ వైద్యశాలలో అధికారులు అందుబాటులోనే ఉండాలని, కానీ మండలంలో ప్రభుత్వ వైద్యశాలలో ప్రభుత్వ అధికారులు ఎవరూ లేకపోవడంతో అసలే జిల్లాలో అతిమారుమూల మండలం ఆళ్లపల్లి సాయంత్రం, రాత్రి ఏదైనా ప్రమాదాలు గానీ, గర్భిణీ స్త్రీల డెలివరీ సమయంలో గానీ ఏదైనా ప్రమాదం జరిగితే అందుబాటులో వైద్యశాల సిబ్బంది లేకపోవడంతో ప్రాణాల మీదికి వచ్చే పరిస్థితి ఉంటుందని ప్రజాప్రతినిధులు, ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ వైద్యశాల అధికారులు మండలంలోనే ఉండాలని కోరుతున్నారు.




## ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ఏర్పాటు చేయాలి




నేలకొండపల్లి, ఏప్రిల్ 8 (ప్రభాతవార్త): ప్రస్తుతం రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని అన్ని గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని సిపిఎం జిల్లా నాయకుడు గుడవర్తి నాగేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. శనివారం నేలకొండపల్లి లోని రావెళ్ళ భవన్ నందు పట్టణ సిపిఎం కార్యదర్శి మందడపు మురళీకృష్ణ అధ్యక్షతన సిపిఎం పట్టణ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో గుడవర్తి నాగేశ్వరరావు మాట్లాడుతూ ఏప్రిల్ నెలాఖరు వరకు పంటకు సాగునీరు అందించాలని, ఇటీవల తుఫాన్‌కు గురై నష్టపోయిన మొక్కజొన్న రైతులకు వెంటనే ప్రభుత్వం నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ సిపిఎం నాయకులు తెల్లమేకల శేషుబాబు, కేవి చారి, కొత్త రమేష్, రావెళ్ళ అజయ్‌కుమార్, సామాల మల్లిఖార్జున్‌రావు, మన్నె లింగారావు, కూరపాటి అప్పారావు, కూచిపూడి శ్రీదేవి పాల్గొన్నారు.

## ఘనంగా రన్‌ఫర్ జీసస్



నేలకొండపల్లి, ఏప్రిల్ 8 (ప్రభాతవార్త): గుడ్‌ఫ్రైడేను పురస్కరించుకుని శనివారం నేలకొండపల్లి నందు మండల పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో దైవ సేవకుల, విశ్వాసులు రన్ ఫర్ జీసస్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. తొలుత కొత్తకొత్తూరులో పాస్టర్ ఫెలోషిప్ నియోజకవర్గం కన్వీనర్ బివి రత్నం ప్రార్థనతో రన్ ఫర్ జీసస్, ఏసు కొరకు పరిగెత్తు అంటూ నినాదాలు చేసారు. నేలకొండపల్లి గ్రామంలో వారు పాటలు పాడుతూ ర్యాలీగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా దైవజనులు కే.ప్రసంగి, జాన్ ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ ఫెలోషిప్ పాలేరు నియోజకవర్గం కన్వీనర్ బివి రత్నం, పాస్టర్లు బి.యాకోబు రాజు, డేవిడ్‌రాజు, షాలేమ్‌రాజు, ఏలియాజర్, ఏజి రత్నం, కే.దాస్, బి.ప్రసాదు తదితరులు పాల్గొన్నారు.

## ఈస్టర్‌డేకు ముస్తాబైన చర్చిలు

కామేపల్లి, ఏప్రిల్ 8 (ప్రభాతవార్త): లోకరక్షకుడైన ఏసుక్రీస్తు ప్రపంచ మానవాళి పాపవిమోచనకై తన 33వ ఏట శిలువపై సజీవ మరణం పొంది తిరిగి మూడవ రోజు సజీవంగా లేవడంను పురస్కరించుకొని ఆదివారం అత్యంత భక్తి శ్రద్ధలతో, ఆనందోత్సవాలతో నిర్వహించనున్న ఈస్టర్‌డే వేడుకలకు కామేపల్లి మండలంలో వివిధ చర్చిలు ముస్తాబైయ్యాయి. వేడుకలను పురస్కరించుకొని ఇప్పటికే రంగులు, విద్యుత్ దీపాలతో చర్చిలను క్రైస్తవ సోదరులు ముస్తాబు చేశారు. ఉపవాసాలతో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తూ వేడుకలకు ఘనస్వాగతం పలుకుతున్నారు. దీంతో మండల వ్యాప్తంగా పండుగ వాతావరణంతో పాటు, ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఉపవాసాల ప్రక్రియ ముగియడం, జీసస్ పునరుత్థానం చెందటంతో మండల వ్యాప్తంగా క్రైస్తవ సోదరుల్లో ఆనందోత్సవం నెలకొంది. కామేపల్లి, కొత్తలింగాల ఆర్‌సిఎం చర్చిలలో విచారణ గురువులు కనపర్తి ప్రకాష్, మ్యారియో, కామేపల్లి పరిశుద్ధ పౌలు దేవాలయం, గోపాలపురం నిరీక్షణ ప్రార్థన మందిరం, కల్వరి గ్రేస్ మినిస్ట్రీస్ లో పాస్టర్లు ప్రతాప్, జల్లా దేవమణి, మేరీ, ఇతర చర్చిలలో పాస్టర్లు ఏలీయా, యోహాన్, ఎన్నమాల శ్యాసుందర్, ఎస్. యోహాన్, డి. ప్రభుదాస్, కొత్తగట్టు ఏలిషా శ్రీనివాస్, జాన్సన్, రాజన్న, రమేష్, జె. లూసీ, ఏబినేజర్ తదితరుల నేతృత్వంలో శనివారం ప్రత్యేక ప్రార్థనలు కొనసాగాయి. క్రైస్తవ సోదరులు అధిక సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేయాలని వారు కోరారు.

# ఆధ్యాంతం... అమోఘం..

**-కన్నుచూపు మేరంతా భక్తులతో కిక్కిరిసిన రామాలయం**

**-మనోహరంగా శ్రీసీతారాముల నిత్యకళ్యాణం**

**-శ్రీస్వామి వారి నిత్యకళ్యాణంలో పాల్గొన్న 276 మంది దంపతులు**

**-కళ్యాణ కట్నాలు సమర్పించుకున్న 49,950 మంది భక్తులు**

**-పర్యవేక్షణలో నిమగ్నమైన దేవస్థానం ఈవో ఆర్.రమాదేవీ**

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారిని దర్శించుకునేందుకు శనివారం భక్తులు పోటెత్తారు. శుక్ర, శని, ఆది వారాలలో సెలవు దినాలు



కావడంలో రెండు తెలుగు రాష్ట్రాల నుండి ఇసుక వేస్తే రాలనంత మంది భక్తులు వచ్చారు. కాగా ఉదయం నుండే శ్రీసీతారా ములకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకస్వాములు వేకువ జామున దేవస్థానానికి చేరుకుని శ్రీస్వామి వారి తలుపులు తెరిచి సుప్రభాత సేవ, విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవచనం తంతును నిర్వహించారు. ముందుగా పవిత్ర



గౌతమీ నదీ నుండి మేళతాళాలు, మంగళవాయిద్యాలు, వేద మంత్రాల నడుమ తీర్థపు బిందెలో జలాలను తీసుకుని వచ్చి శ్రీస్వామి వార్ల మూలవరులను శుభ్రపరిచారు. ప్రత్యేక పూజా కార్యక్రమాల అనంతరం శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులను భక్తుల జయ జయ ధ్వానాల నడుమ బేడా మండపానికి తీసుకుని వచ్చారు. అర్చకస్వాములు కళ్యాణ తంతు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముందుగా అర్చక స్వాములు భద్రాచల శ్రీసీతారామచంద్రస్వామి వారి జీవిత చరిత్రను, క్షేత్ర మహత్యాన్ని భక్తులకు వివరిం చారు. ఈ కళ్యాణతంతులో సుమారు 276 మంది దంపతులు పాల్గొని శ్రీసీతారాముల వారి కళ్యాణాన్ని వీక్షించారు. కళ్యాణం జరుగుతున్నంత సేపు కళ్ళార్పకుండా చూస్తూ తరలించారు. కళ్యాణంలో పాల్గొన్న వారికి దేవస్థాన సిబ్బంది కళ్యాణలడ్డూ, శ్రీస్వామి వారి వస్త్రాలు, అక్షతలు పంపిణీ చేశారు.

**-భక్తులతో కిక్కిరిసిన భద్రాచలం**

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి శనివారం అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. వీరిలో 49,950 మంది భక్తులు వారి కళ్యాణకట్నాలు (తలనీలాలను) సమర్పించుకున్నారు. అనేక మంది భక్తులు ఉదయం శ్రీస్వామి వారి సన్నిధిలో సుప్రభాత సేవ, అంతరాలయంలో అర్చన, శ్రీస్వామి వారి కళ్యాణ పాదములకు అభిషేకం (భద్రుని కోవెలలో), శ్రీస్వామి వారి మూలవరులకు సువర్ణ తులసీ అష్టోత్తర శతనామార్చన, దేవస్థానం ఆవరణంలోని శ్రీఆంజనేయ స్వామి వారి ఆలయం వద్ద శ్రీరామ రక్షా పూజ, సాయంత్రం పవళింపు సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అదేవిధంగా దేవస్థానం ప్రాంగణం లోని అనుబంధ ఆలయమైన శ్రీలక్ష్మీతాయారమ్మ వారిని భక్తులు దర్శించుకున్నారు. వీరి రాకతో భద్రాద్రి శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం పరిసర ప్రాంగణం, పురవీధులు



శ్రీరామ .. జయ రామ .. జయజయ రామ .. అనే నామస్మరణతో మారుమ్రోగాయి. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా భక్తులందరూ కూడా శ్రీస్వామి వారిని కన్నులారా దర్శించుకునేందుకు దేవస్థాన అధికారులు, సిబ్బంది ప్రత్యేక ఏర్పాట్లను నిర్వహించారు. శ్రీస్వామి వారి దర్శనానికై క్యూలైన్‌లలో ఉన్న భక్తులకు దేవస్థాన సిబ్బంది మంచినీటి సౌకర్యం కలిస్తూ ఎప్పటికప్పుడు మంచినీటి సరఫరా చేశారు. ఈ ఏర్పాట్లను కార్యనిర్వహణాధికారి (ఈవో) ఆర్.రమాదేవీ పర్యవేక్షించారు. అధికారులందరూ భక్తుల భద్రత దృష్ట్యా ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండేలా శ్రీస్వామి వారి అంతరాలయంలో ఉండి సిబ్బందికి పలు సూచనలు చేశారు. కార్యనిర్వహణాధికారి ఆర్.రమాదేవీ భక్తులందరికి సులువుగా దర్శనం కలిగేలా చర్యలు తీసుకోవడం పట్ల భక్తజనం హర్షం వ్యక్తం చేశారు. సుదూర ప్రాంతాల నుండి వాహనాలలో వచ్చే భక్తుల సౌకర్యార్థం ట్రాఫిక్ సిబ్బంది ప్రత్యేక పార్కింగ్ స్థలాన్ని ఏర్పాటు చేశారు. వాహనదారుల వలన పాదచారులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా పటిష్ట చర్యలు చేపట్టారు. ఇదిలా ఉండగా శ్రీస్వామి వారి ప్రసాదం స్వీకరించే ప్రసాదాల కౌంటర్ వద్ద భక్తులు అధికంగా రావడం వలన క్యూలైన్‌లో భక్తులు కిక్కిరిసిపోయారు. మహిళలు, పురుషులు ఒకే క్యూలైన్‌లో ఉండడం వలన భక్తులు కొంచెం అవస్థలు పడ్డారు. కావున దేవస్థాన అధికారులు ఈ సమస్యను పరిష్కరించేవిధంగా పురుషులకు, మహిళలకు వేరు వేరుగా ప్రసాదాల కౌంటర్‌లను కేటాయించాలని కోరారు.



## దళితుల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యం

### -ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు

మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్ 8:

దళితుల అభ్యున్నతే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం అని ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన శనివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని మహీంద్రా షోరూం నందు మణుగూరు మండలం పగిడేరు గ్రామానికి చెందిన కర్నే మురళి అనే లబ్ధిదారుడికి రాష్ట్ర ప్రభుత్వం దళిత బంధువు ద్వారా మంజూరు అయిన మహీంద్రా ఎక్స్‌యూవీ 300 వాహనాన్ని ప్రారంభించి మాట్లాడారు. దళితులను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం దళిత బంధువు పథకాన్ని ప్రవేశపెట్టి అమలు చేస్తుందన్నారు. నిరుపేద దళిత కుటుంబంలో వెలుగులు నింపడమే ప్రభుత్వ సంకల్పం అన్నారు. ఈ పథకాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోని ఆర్థికంగా ఎదగాలని అన్నారు. ఇంత గొప్ప కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్తున్న సీఎం కేసీఆర్‌కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.



## వనమా నివాసంలో మంత్రి, ఎంపీ, ఎమ్మెల్యేలకు తేనీటి విందు

పాల్వంచ, ఏప్రిల్ 8 - ప్రభాతవార్త:



పాత పాల్వంచలోని ఎమ్మెలేనయ నివాసంలో మంత్రి, ఎంపీ, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు శనివారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వనమా వారికి తేనీటి విందును ఏర్పాటు చేశారు. రాష్ట్ర రవాణాశాఖా మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, రాజ్యసభ సభ్యులు రవిచంద్ర, ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య, ఎమ్మెల్యే హరిప్రియ నాయక్,కందాల ఉపేందర్‌రెడ్డి, ఎమ్మెల్సీ తాతా మధుసూధన్‌రావు, ఎమ్మెల్యే లావుడ్యా రాములు నాయక్, ఖమ్మం జెడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజు, డీసీఎంఎస్ చైర్మన్ కూరాకుల నాగభూషనం, జెడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖరనరావు, డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, సుడా చైర్మన్ విజయబాబు, ఖమ్మం మేయర్ నీరజ, మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మీ, డీవీ వెంకటేశ్వర్లు, జెడ్పీటీసీలు, ఎంపీపీలు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ప్రభుత్వ విప్ రేగా కాంతారావు

మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్ 8:

మణుగూరు మండలం చిక్కుడుగుంట గ్రామంలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన మునిగెల తిరుపతయ్య(55) శనివారం గుండెపోటుతో మృతి చెందడంతో విషయం తెలుసుకున్న వెంటనే ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు మృతదేహాన్ని సందర్శించి పూల మాల వేసి నివాళి అర్పించారు. అనంతరం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు, మండల, పట్టణ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ముత్యం బాబు, అడపా అప్పారావు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

